
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 09, నవంబర్ 2024 | 16 పేజీలు







# మూసీ ప్రక్షాళనకు అడ్డొస్తే.. బుల్డోజర్‌లతో.. తొక్కిస్తా

## సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

**భువనగిరి, వలిగొండ, ప్రభాతవార్త :** మూసీ నది ప్రక్షాళనకు ఎవరు అడ్డొచ్చినా బుల్డోజర్‌లతో తొక్కిస్తామని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ పునర్జీవనాన్ని బీఆర్ఎస్, బీజేపీ అడుకుంటున్నాయన్నారు. శివయ్య సంకల్పంతో మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం అని స్పష్టం చేశారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానంతరం వలిగొండ మండలం, సంగెం వద్ద మూసి నది ఒడ్డున ఉన్న భీమలింగం శివయ్యకు పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేసే పాదయాత్ర ట్రయల్ మాత్రమేనని త్వరలోనే అసలు సినిమా చూపిస్తామన్నారు. జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి చార్మినార్ వరకు పాదయాత్ర నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కేటీఆర్ పాదయాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. నల్లగొండను ఫ్లోరైడ్, మూసి వెంటాడుతున్నాయన్నారు.

- మూసీ పునర్జీవనాన్ని బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయి
- శివయ్య సంకల్పంతో మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతా
- జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి చార్మినార్ వరకు పాదయాత్ర
- ప్రస్తుతం ట్రయల్ మాత్రమే.. అసలు సినిమా జనవరిలో చూపిస్తా
- నల్లగొండను ఫ్లోరైడ్, మూసీ వెంటాడుతున్నాయి
- కేటీఆర్ పాదయాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు నమ్మరు

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

## సీఎం రేవంత్ సంచలన నిర్ణయం

**యాదాద్రిని యాదగిరిగుట్టగా పేరు మార్పు**

- ధర్మకర్తల మండలి బోర్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- జన్మదినం సందర్భంగా యాదాద్రీశున్ని దర్శించుకున్న సీఎం
- సీఎంకు స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు
- ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా లోపంతో స్వల్ప ఉద్రిక్తత

2 లో..



16లో...











## సీఎం పర్యటన దృశ్య మాలిక

మధ్య పేజీలో..

# మూసీ ప్రక్షాళనకు అడ్డొస్తే బుల్డోజర్‌లతో తొక్కిస్తా

(మొదటి పేజీ తరువాయి..)

గతంలో మూసిలో రూపాయి నాణెం వేస్తే అద్దంలా కనిపించేదని, అలాంటిది ఇప్పుడు కాలుష్యం పెరిగిపోయి విషయంగా మారిందన్నారు. అన్ని వృత్తుల వారు, రైతులు ఎన్నో బాధలను అనుభవిస్తున్నారన్నారు. ఫ్లోరైడ్ వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. పుట్టే పిల్లలు అంగవైకల్యంతో పిల్లలు జన్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జపాన్ దేశంలోని హిరోషిమా, నాగసాకిపై వేసిన అణు బాంబు కన్నా అత్యంత ప్రమాదకరంగా మూసీ నది తయారైందన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ అతిపెద్ద విస్ఫోటనాన్ని మూసి రూపంలో ఎదుర్కోబోతున్నదని తెలిపారు. మూసీ నది కాలుష్యం వల్ల ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో పంటలు పండే పరిస్థితి లేదన్నారు. రైతులకు సాగునీరు, తాగునీరు లేదని, ఒకప్పుడు పాడిపంటలతో కళ కళలాడిన మూసీ ప్రాంతం ఇప్పుడు మురికి కూపంగా మారిందని, ఒకప్పుడు వ్యవసాయం పైన ఆధారపడిన ఈ ప్రాంతం ఇప్పుడు పంటలు పండక, చేతివృత్తులు నడవక, ప్రజలు వలస వెళ్లే పరిస్థితిలు ఏర్పడ్డాయని తెలిపారు. అలాంటి ఈ పరిస్థితిని ప్రజలు ఎదుర్కోకుండా మూసీ నదిని ప్రక్షాళన చేయాలని సంకల్పించి తన జన్మదినం రోజు నుండి పాదయాత్ర ప్రారంభించానని తెలిపారు. అందుకే ముందుగా యాదగిరిగుట్ట లక్ష్మినరసింహస్వామి పూజలు నిర్వహించి సంగెం వద్ద భీమలింగేశ్వరున్ని దర్శించుకుని పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ఇది ట్రయల్ మాత్రమేనని, జనవరిలో వాడపల్లి నుండి మూసి పాదయాత్రను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. గోదావరిని మూసితో కలిపి, మూసి, ఈసా నదులను కృష్ణాలో అనుసంధానించే కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని తెలిపారు. నవంబర్ 8 తన జన్మదినం కాదని, జన్మ ధన్యమైన రోజు అని చెప్పారు. మూసి ప్రక్షాళనకు ఎవరు అడ్డుపడినా బుల్డోజర్లతో తొక్కిస్తామన్నారు. రెండు కోట్ల రూపాయల వ్యయంతో భీమ లింగం శివయ్య దర్శనానికి అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. 30 రోజుల్లో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు డిజైన్లను పూర్తి చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అనంతరంరాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి శాసనసభ్యులు కుంభం పాటిఅనిల్ కుమార్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య తదితరులు మాట్లాడారు. అంతకుముందు సంగెం గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ మాట్లాడుతూ మూసి కాలుష్యం వల్ల మట్టితో కుండలు తయారు కావటం లేదని, మూసి వల్ల వాసన వస్తున్నదని, తాము తయారుచేసిన కుండలు ఇచ్చుకుపోతున్నాయని, అందువల్ల మూసిని ప్రక్షాళన చేయాలని కోరారు. మరో గ్రామస్తుడు నాగరాజు మాట్లాడుతూ మూసి కాలుష్యం వల్ల తాటి చెట్ల నుండి వస్తున్న కల్లును కూడా ఎవరు సేవించడం లేదని, రైతులు పంటలు పండించే పరిస్థితి లేదని, ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో శివునికి మూసీ నది ద్వారా అభిషేకం జరిగేదని, ఇప్పుడు మురుగునీటి వల్ల అది సాధ్యం కావడం లేదన్నారు. అందువలన తిరిగి మూసి నీటితో శివాభిషేకం చేసేలా మూసీ ని ప్రక్షాళన చేయాలని కోరారు. సురకంటి రాజేందర్ మూసి ప్రక్షాళన పై రాసిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అంతేకాక నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మూసీ ప్రక్షాళన పై రూపొందించిన పాటను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్, రంగారెడ్డి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భీమలింగం శివయ్య కు పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుండి సుమారు నాలుగు కిలోమీటర్లు పాదయాత్ర చేసి రైతులు, కుల వృత్తుల ప్రజలతో మాట్లాడారు.

# ఇంటింటి కుటుంబ సర్వేలో ఏన్యూమరేటర్స్ , డేటా ఏంట్రి ఆపరేటర్స్ పాత్ర చాలా ముఖ్యమైనదని..

## కమిషనర్ పంచాయతీరాజ్,గ్రామ అభివృద్ధి సంస్థ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్




**సూర్యాపేట నవంబర్ 08 ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన సమావేశం లో ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీలు తో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మరియు ధాన్యం కొనుగోలు పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అనితా రామచంద్రన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఇంటికి తిరిగి ఎన్యుమరేటర్స్ తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని అలాగే నమోదు చేసిన వాటిని డేటా ఎంట్రీ కూడా చాలా జాగ్రత్తగా చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి తెలిపారు డేటా ఏంటి ఆపరేటర్స్ కూడా ట్రైనింగ్ ఇవ్వాలని ఆమె తెలిపారు డేటా ఎంట్రీ జరిగే దగ్గర సెంటర్ ఇన్చార్జి కూడా నియమించాలని జిల్లా స్పెషల్ అధికారి ఆదేశించారు రేపు ఉదయం ఎనిమరేటర్స్ సూపర్వైజర్లు సిద్ధంగా ఉండాలని ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ప్రత్యేక అధికారి సూచించారు సర్వేలో ఏమైనా సందేహాలు ఉంటే పై అధికారులతో నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని పొందుపరచాలని ఆమే సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సూపర్వైజర్లకు ఎన్ని రేట్లు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సూర్యాపేట జిల్లా సిద్ధంగా ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు ఇప్పటివరకు హౌస్ లిస్టింగ్ సూర్యాపేట డివిజన్ లో 1,77,771, కోదాడ డివిజన్ లో 87,796 హుజూర్నగర్ డివిజన్లో 99,265 హౌస్ లిస్టింగ్ పూర్తయిందని, జిల్లాలో మొత్తం 3,64,832 హౌస్ లిస్టింగ్ పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు 310 సెంటర్లలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈరోజు వరకు 18.41 దాన్యం కొనుగోలు చేసినట్లు డి సి ఎస్‌ఓ డి.రాజేశ్వర్ తెలిపారు. స్టోరేజీ కొరకు 24 రైస్ మిల్లులు ఎనిమిది ఇంటర్ స్టోరేజ్ గోడౌన్స్ జిల్లాలో 1.18 ధాన్యాన్ని నిలువ చేయుటకు సరిపోను గోడౌన్స్ ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3.70.000 ధాన్యం రావచ్చునని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారని, దానిలో 1.99 దొడ్డు రకం 1.77 సన్నరకం ధాన్యం వస్తుందని అంచనా , ఈరోజు వరకు 18.41 ఛ్ట దోడ్డు రకం ధాన్యం వచ్చిందని, సన్నాలు ఇంకా మొదలు కాలేదని డి సి ఎస్ ఓ తెలిపారు. జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మోలిక వసతులు ఉండాలని టార్పాలిన్స్ కొనుగోలు కేంద్రాలకు సప్లై చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డి ఆర్ డి ఓ వి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్, ఆర్డిఓ సూర్యాపేట ఆర్ వేణుమాధవ రావు, ఆర్డీవో కోదాడ సిహెచ్ సూర్యనారాయణ, ఆర్డిఓ హుజూర్నగర్ వి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కోదాడ సిహెచ్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ తుంగతుర్తి ఎం రామదుర్గారెడ్డి, మున్సిపల్ కమిషనర్ హుజూర్నగర్ కే శ్రీనివాస్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ నేరేడుచర్ల ఏ అశోక్ రెడ్డి ,డిప్యూటీ సీఈవో శిరీష, డి సి ఓ పద్మజ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి , డి సి ఎస్ ఓ డి రాజేశ్వర్ ,డీఈవో కే అశోక్, డివైస్ ఓ రామచంద్రరావు, డి యమ్ సివిల్ సప్లై డిఎన్ఎస్ ప్రసాద్, బీసీ అభివృద్ధి అధికారి జి అనసూయ. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాల సమస్యపై పంచాయతీ సిబ్బంది డి.పి.ఓ.కి వినతి



**రఘునాథపాలెం, నవంబర్ 08, ప్రభాత వార్త:**
గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి పెండింగు జీతాలు మరియు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అనేక నెలలుగా పంచాయతీల్లో సిబ్బందికి జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులతో పస్తులుంటూ పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ సిబ్బందికి రావాల్సిన జీతాలు విడుదల చేయాలని ఖమ్మం జిల్లా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పిట్టల మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఖమ్మం జిల్లా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా డి.పీ.ఓ.ఆశాలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న పంచాయితీ సిబ్బందికి గత 5 నెలల నుండి జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 5వ తేదిన రెండు నెలల జీతాల చెక్కులు ఇవ్వటం జరిగిందని కానీ ఇంతవరకు సిబ్బంది అకౌంట్లో జీతాలు జమ కాలేదన్నారు. గ్రామాల్లో ఏ అభివృద్ధి కార్యక్రమమైనా సిబ్బందితో పని చేపిస్తున్నారని కాని పని బారెడు జీతం బెత్తెడు అన్న చందంగా ఉందన్నారు. పంచాయతీ సిబ్బందికి పని భారాన్ని తగ్గించాలని,సిబ్బందికి ఉద్యోగ భద్రతా కల్పిస్తూ సర్కులర్ జారీ చేయాలని కోరారు. మల్టీ పర్పస్ విధానం సవరించి పాత పద్ధతి వలే క్యాటగిరి వలె ఇవ్వాలని, ప్రతి నెల 1వ తారీఖు జీతం వచ్చే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. పంచాయితీ రాజ్ శాఖలో పనిచేస్తున్న వారికి మొదటి తారీఖు జీతం ఇవ్వాలని పంచాయితీ రాజ్ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు దానిలో పంచాయితీ సిబ్బంది ఉన్నామా ? లేమా ? మాకు దీర్ఘకాలికంగా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని క్రమం తప్పకుండా ప్రతి నెలా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో దశలవారీగా అవసరమైతే నిర్వధికంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు దాసరి చెన్నారావు, బి.కృష్ణారెడ్డి, కె.మహేష్, రాందాస్, మంగీలాల్, రాజగోపాల్, వివిధ మండల నాయకులు కె.నాగేశ్వరరావు, సీతారాములు, శ్రీనివాస్, మధు, విజయ్ శేఖర్, ఉపెంద్ర, రాజు, రామకృష్ణ, శ్రీనివాసరావు, జాన్, వెంకటేశ్వర్లు, దేవేందర్, రాము, కనకరాజు, సందీప్, సాంబశివరావు, కళావతి, రేణుకా, విజయ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బట్టల దుకాణానికి ఫైన్ విధించిన మున్సిపల్ అధికారులు



**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 8, ప్రభాతవార్త:-**
నగరంలో 45వ డివిజన్‌లో ఓ బట్టల దుకాణం వారు రోడ్డు మీద చెత్త వేసినందుకు మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది 2వేల రూపాయలను ఫైన్ విధించడం జరిగింది. ఎవరైనా రోడ్లపై చెత్త వేసిన వారికి ఫైన్ విధించడం జరుగుతుందని దుకాణ యాజమానులను మున్సిపల్ శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య తెలిపారు. నగర ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## నాగార్జున సాగర్ అసిస్టెంట్ కమాండెంట్ సుద్దకర్ రెడ్డి బదిలీ

**సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు**

**జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు డ్యామ్ ఎస్సై రఘుబాబు**



**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 8** నాగార్జునసాగర్ డ్యాం మరియు ప్రధాన జల విద్యుత్ కేంద్రం లో ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గా విధులు నిర్వహిస్తున్న యం సుధాకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సచివాలయం కు బదిలి అయ్యారు, గురువారం నాగార్జునసాగర్ నుంచి రాష్ట్ర సచివాలయం బదిలీ పై వెళ్తున్న యం సుధాకర్ రెడ్డి కి,నాగార్జునసాగర్ ప్రధాన జల విద్యుత్ ఎస్పీఎఫ్ ఆర్ఐ ప్రతాప్ నాయుడు పూల బుకే ఇచ్చి సాలువాతో ఘనంగా సన్మానించారు శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ సందర్భంగా నాగార్జునసాగర్ డ్యాం స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఎస్సై రఘుబాబు సాలువాతో సన్మానించారు,అనంతరం, డ్యామ్ ఏ ఎస్ఐ,పుల్లయ్య,మహమ్మద్, జెన్కో ఏఎస్ఐ లు శ్రీను,అంబు,డిడి రెడ్డి,బదిలీపై వెళ్తున్న డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి కి సాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా డి ఎస్ పి, సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తన విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా బదిలీపై సెక్రటేరియట్కు వెళ్తున్న సుధాకర్ రెడ్డి కి స్థానిక నాగార్జునసాగర్ ప్రధాన జల విద్యుత్ ఎస్పీఎఫ్ కానిస్టేబులు పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు,

## పూర్వ విద్యార్థుల దాతృత్వం గొప్పది .


**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 8 :**



పూర్వ విద్యార్థుల దాతృత్వం గొప్పదని అనుమల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం శ్రీబీలీ హాలియా పాఠశాలలో1995 2000 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు 10 వేల రూపాయల విలువ చేసే ఆరు కుర్చీలు, 10 గోడ గడియారాలు శ్రీబీలీ హాలియా పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ 25 సంవత్సరాల తరువాత కూడా చదివిన పాఠశాలను గుర్తుంచుకొని పాఠశాలకు కావలసిన వస్తువులను దాతృత్వంతో బహుకరించడం సంతోషకరమని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కూడా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి గురువర్యులైన చెన్ను నాగిరెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు గారిని సన్మానించి నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేష్, ఏడుకొండలు, అశోక్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఏ శైలజ, సైదులు, నరసింహారెడ్డి ,రామకృష్ణారెడ్డి, నోవా ,వెంకటరెడ్డి ,శకుంతల ,పార్వతమ్మ ,కృష్ణవేణి, అంజయ్య ,అక్కయ్య బాబు నాగేశ్వరరావు, షాబుద్దీన్ ,సైదిరెడ్డి చంద్రయ్య, శ్రీదేవి, అంజమ్మ,పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

***మాడుగులపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త :***



మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామనికి చెందిన ఏరెడ్ల వెంకట్‌రెడ్డికి రూ.52,000లు,వల్లపుదాసు భిక్షంకు, రూ.18,000 వేల చెక్కులు ప్రభుత్వం నుండి మంజూరు కాగా శుక్రవారం గ్రామంలో లబ్ధిదారులకు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, మాజీ సర్పంచ్ మంగా యాదయ్యలు అందచేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు జి.నాగిరెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, బైరెడ్డి సైదిరెడ్డి, జనార్దన్, కోటయ్య, ఏసు,అశోక్, రమేష్ తదితరులున్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

***హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 8:***



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియాలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాల్య ప్రధాన సెంటర్లో కేకును కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సలహాదారులు నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కాకునూరినారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్ర రెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్, తక్కెళ్ళపల్లి సైదులు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, నేర్మటి వెంకటరెడ్డి , మాజీ ఎంపిటిసి చెరుపల్లి ముత్యాల, సభావాత్ పాండు నాయక్, మాహ్మద్ మజారుద్దీన్, చల్ల మట్టా రెడ్డి , వర్కాల శ్రీనివాస్ రెడ్డి, కుక్కు సత్యం, గడ్డం రమణయ్య, పాల్ రెడ్డి సత్యనారాయణ,ఎడవల్లి రాంబాబ, యేసు రాజు,గోపిశెట్టి వెంకన్న, ఎడ్ల సోమయ్య గార్లపాటి శేఖర్ గోవర్ధన,రాముడు శ్రీను, మిట్టపల్లి శ్రీనివాస్, వర్కాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సిద్దును అభినందించిన ఉపాధ్యాయులు

***పెద్దవూర, నవంబర్ 8 ప్రభాతవార్త:***



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉటూ న్నరులో నిర్వహించిన ఐదవ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీ అండర్ -17 విభాగంలో ద్వితీయ అవార్డు గెలుచుకున్న రమావత్ సిద్దును గిరిజన పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. నల్లగొండ గిరిజన సంక్షేమ శాఖ తరపున పెద్దవూర ఆశ్రమ పాఠశాల నుంచి కబడ్డీ పోటీలో ప్రాతినిధ్యం వహించిన రమావత్ సిద్దును పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార క్రమంలో హాస్టల్ వెలే ్వర్ ఆఫీసర్ కొల్లు బాలకృష్ణ, పాఠశాల హెచ్ఎం దీరావత్ బాలాజీ నాయక్, ఉపాధ్యాయులు రాంరెడ్డి, షబ్బీర్, సైదులు, కృష్ణ, పీఈటీ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

***పెద్దవూర, నవంబర్ 8 ప్రభాతవార్త:***

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. పెద్దవూర మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షులు పబ్బు యాదగిరి ఆధ్వర్యంలో మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. పెద్ద ఎత్తున్న బాణాసంచా పేల్చి రేవంత్‌కు అనుకూలంగా నినాదాలు చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార  య్రక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు కిలారి మురళీకృష్ణ ముదిరాజ్‌ల సంఘం మండలాధ్యక్షులు అటికం యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ ఊరె వెంకన్న, మిట్టపల్లి కిరణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి పద్మారెడ్డి, బోయ నరేందర్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, నడ్డి లక్ష్మయ్య, కోట అంజి తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ జిల్లా ప్లినరీని జయప్రదం చేయండి

**మాడుగులపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త :**నల్లగొండ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో నవంబర్ 9న నిర్వహించబోయే "తెలంగాణ పౌర సమాజం" అనే అంశంపై నిర్వహించే మాట-ముచ్చట కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ కోదండరాం హాజరై మాట్లాడనుండగా ఇట్టి సభను జయప్రదం చేయుటకు మాడుగులపల్లి మండలంలోని తెలంగాణ జన సమితి నాయకులు, అభిమానులు భారీ ఎత్తున తరలి రావాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, టీజేఎస్ జిల్లా కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్‌లు కోరారు.






## ట్రాన్స్‌ఫార్మర్‌పై వ్యక్తి మృతి

***మాడుగులపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త :***



ఉమ్మడి వేములపల్లి మండలం పరిధిలోని బుగ్గభాయ్‌గూడెం, ఇసుకభాయ్‌గూడెం గ్రామ శివారులలో ఉన్న వ్యవసాయ పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను రిపేరు చేసే క్రమంలో బుగ్గభాయ్‌గూడెం గ్రామానికి చెందిన మోదుగు వెంకట్‌రెడ్డి తండ్రి రామచంద్రరెడ్డి (45) ఒక ఫీడర్‌కు ఎల్ సి తీసుకున్నప్పటికి పక్కనే ఉన్న వేరే ఫీడర్ ద్వారా విద్యుత్ షాక్‌కు గురైనట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## కేజీబీవీ మాడుగులపల్లి విద్యార్థినుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

***మాడుగులపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త :***



మాడుగులపల్లి మండలం కస్తూర్బా గాంధీ భాలికల పాఠశాల విద్యారినిలు గత ఆరు నెలలుగా హాస్టల్ సౌకర్యం లేక వేములపల్లి మోడల్ స్కూల్లో సర్దుబాటు చేయగా అక్కడ పిల్లలు సౌకర్యాలు బాగా లేవంటూ పలు మార్లు ధర్నాలు చేయగా వెంటనే స్పందించి ఇచ్చిన మాట ప్రకారం వారికి మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లోని ప్రైవేట్ బిల్డింగ్‌లో అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థినులకు వసతి కల్పించడం జరిగిందని అందుకు విద్యార్థినిలు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు, కేజీబీవీ మాడుగులపల్లి స్పెషల్ ఆఫీసర్ కే.సునీత, ఉపాధ్యాయులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆల్ ఇండియా మహాసభ కరపత్రాల విడుదల

***కొండమల్లేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:***

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆల్ ఇండియా మహాసభల కర పత్రాలను యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరుశరాం శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీక్రాంతి డిగ్రీ, జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై ఆయన మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు డిసెంబర్ 14,15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో కొఠారి కమీషన్ ప్రకారం నిధులు కెటాయించాలని ఉన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారం లో వచ్చినప్పటి నుండి విద్యను పూర్తిగా మతోన్మాద భావజాలం లోకి తీసుకపోయే విధంగా నిర్ణయాలు చేస్తుందని విమర్శించారు. విద్యారంగంలో పాలక ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలపై మరిన్ని ఉద్యమాలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్‌లో జరగబోయే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ దేవరకొండ పట్టణ అధ్యక్షులు మహ్మద్ సౌభాన్, విద్యార్థులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ చిల్లంచర్ల హరికిషన్ మృతి

**అంతిమయాత్రలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన మండల జర్నలిస్టులు**

*మునగాల నవంబర్ 6 ప్రభాతవార్త*

మునగాల మండల కేంద్రానికి చెందిన చెందిన సీనియర్ జర్నలిస్టు, ఎంజీఎల్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు, సిపిఐ పార్టీ ప్రాథమిక సభ్యుడు చిల్లంచర్ల హరికిషన్ (52 ) అనారోగ్య సమస్యతో శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచి మరణించారు. మండల కేంద్రంలోని ఆయన స్వ గృహంలో నిర్వహించగా మృత దేహాన్ని మున ాగాల మండల జర్నలిస్టులు సందర్శించి వారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, హరికిషన్ పార్దివదేహాన్ని మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు మండల ప్రజలు సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పాత్రికేయ మిత్రులు వందలాదిగా సందర్శించి వారిపార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారి స్వగృహం నుండి స్మశాన వాటిక వరకు నిర్వహించిన అంతిమయాత్రలో స్థానిక ప్రజలు పలువురు పాల్గొని మాట్లాడుతూ పాత్రికేయ రంగానికి చేసిన సేవల్ని గుర్తు చేశారు., ప్రజలకు చేసిన ప్రజాసేవలను గుర్తు తెచ్చుకొని వారికి ఘనంగా జోహార్లు అర్పించారు,



మరణించిన సీనియర్ జర్నలిస్ట్ చిల్లంచర్ల హరి కిషన్ తండ్రి అమరజీవి కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం మునగాల పరగానా సాయిధరైతంగ పోరాట యోధుడిగా కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడుగా స్వాతంత్ర సమరయోధుడిగా ప్రజల కోసం కార్మిక కర్షకుల కోసం అనునిత్యం పనిచేసిన వ్యక్తి కాగా, వారి కుమారుడిగా హరికిషన్ చిన్ననాటి నుండి విద్యార్థి యువజన సంఘ నాయకుడిగా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లో కొనసాగుతూ గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టుగా నిరంతరం మండలంలోని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా జర్నలిజం వృత్తిని ఒక ఆయుధంగా మలుచుకుని ప్రజలందరికీ సుపరిచితుడుగా మారి సమస్యల పరిష్కారానికి అను నిత్యం కృషి చేస్తూ మండల ప్రజలను మనలను పొందాడన్నారు. అలాంటి వ్యక్తి మరణం పాత్రికేయ రంగానికి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని మండల జర్నలిస్టులు వివిధ రాజకీయ పార్టీల నాయకుడు ప్రజలు తమ బాధను వ్యక్తం చేశారు, తొలుత సిపిఐ పార్టీ జెండాని పార్థివ దేహం పై కప్పి జోహార్లు అర్పించారు. ఆయన అంతిమ యాత్రలో, హైదరాబాదు పట్టణ డిఎస్పి పార్థసారథి, స్థానిక సీఐ రామకృష్ణారెడ్డి ,ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేలా సృజన, పైడిమర్రి వెంకట్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, కొలిశెట్టి బుచ్చి పాపయ్య నరేందర్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవారం వెంకటరెడ్డి, ములకలపల్లి రాములు, బిజెపి మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణంరాజు, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, ఆకుపాముల పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు ఘనంగా నివాళులర్పించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలి.**

**రైతు భరోసానిధులు వెంటనే విడుదల చేయాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

*నడిగూడెం, నవంబర్ 8, ప్రభాతవార్త.*

నడిగూడెం: ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం పార్టీ నడిగూడెం మండలం 8వ మహాసభకు సిపిఎం మండల కమిటీ సభ్యులు కోరుట్ల శ్రీను, పసుపులేటి నాగమణి అధ్యక్ష వర్గంగా వ్యవ హరించిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించారు తప్ప నేటికీ కొనుగోలు ప్రారంభం కాకపోవటం మూలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అను కూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 30 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదుఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని,గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు బెల్లంకొండ రామస్వామి ఆవిష్కరించారు. ఈ




సందర్భంగా నడిగూడెం మండలంలో ఈ మూడు సంవత్సరాల కాలంలోసిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికను సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అ ఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టి పెళ్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,జిల్లా పెళ్లి నరసింహా రావు, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు ఏనుగుల వీరాంజనేయులు, షేక్ సైదా హుస్సేన్, షేక్ బాబు, కాసాని కిషోర్,బెల్లంకొండ హనుమయ్య, హనీపూ, మల్లెల వెంకన్న, పసుపులేటి వెంకటేశ్వర్లు, వీరబోయిన సైదులు, షేక్ మస్తాన్, రామిరెడ్డి, తిరుపతయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి వ్రతాలు

*నడిగూడెం, నవంబర్ 8, ప్రభాతవార్త.*

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను శుక్రవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో వ్రత కార్యక్రమాలను నిర్వహించారు. కార్తీకమాసంలో సత్యనారాయణ స్వామి వ్రతం జరుపుకుంటే పుణ్య పలితాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో వ్రతాలను నిర్వహించారు. అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. సత్యనారాయణ స్వామి వ్రత ప్రాముఖ్యతను తెలియజేశారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.



## కోదాడ వార్త



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*కోదాడ, నవంబర్ 8 , ప్రభాతవార్త.*



ప్రభుత్వం పేదల సహాయార్థం ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఆసరాగా ఉంటుందని స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ చెక్కులను మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన కత్తి సత్య నారాయణ కు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలి గేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు కర్రీ శివ సుబ్బారావు, గంధం యాదగిరి, కోటిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈర్ల సీతారాంరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, సింగారెడ్డి ఇర్ల నారపరెడ్డి, కాసాని సత్యం పాల్గొన్నారు

# మండల అభివృద్ధికి కృషి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

**శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



**నడిగూడెం, నవంబర్ 8, ప్రభాతవార్త.** మండల అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మండల అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తానని కోదాడ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి అన్నారు. మండలంలోని వల్లాపురం గ్రామంలో 39.5 0 లక్షలతో నిర్మించిన గోడౌను శుక్రవారం ఆమె ప్రారంభించారు. సిరిపురం శ్రీ కోదండ రామస్వామి రంగనాయక స్వామి ఆలయాల నూతన కమిటీల ప్రమాణస్వీకారం చేయించారు. నారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దిమ్మెను ఆవిష్కరించారు. కాగిత రామచంద్రపురం లో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీకి విద్యుత్ సౌకర్యాన్ని ప్రారంభించారు. అదేవిధంగా సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించడంతోపాటు అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వము ఎంతో కృషి చేస్తుందన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోట్లాది రూపాయలు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతుల రుణమాఫీ చేయడంతో పాటు ఆరు గ్యారెంటీ ల అమలులో ప్రభుత్వము సమర్థవంతంగా ముందుకు వెళుతుందన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మండలంలో అభివృద్ధి పను లకు ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, నాయకులు నళిని రెడ్డి, నీలిమా గాంధీ, గోసుల రాజేష్, లింగారెడ్డి, సురేందర్ రెడ్డి, నాగయ్య, చిల్లం చర్ల సత్యనారాయణ, సుధీర్, గుండు శ్రీనివాస్, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో అన్నదాతల అవస్థలు

.... ఐకెపి కేంద్రంలో వేపుగా పెరిగిన పిచ్చి మొక్కలు

మార్కెట్ యార్డ్ లోని పిచ్చి మొక్కలను కూడా తొలగించని అధికారులు

ధాన్యం రాశుల్లోకి విష సర్పాలు భయాందోళన చెందుతున్న రైతులు

నామమాత్రపు మౌలిక వసతులతో ఐకెపి సెంటర్ నిర్వహిస్తున్న అధికారులు

**పెద్ద అడిశర్లపల్లి 08నవంబర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతును రాజును చేయాలనే లక్ష్యంతో రైతుల కోసం ఎన్నో పథకాలను చేపడుతున్నారు, రైతులు అరకాలం కష్టించి పండించిన పంటకు సరైన మద్దతు ధర కల్పించాలని ముఖ్య ఉద్దేశ్యంతో అన్ని మండలాలలో గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులను కల్పించాలని ప్రభుత్వం జిల్లా అధికారులను సూచించారు. నల్లగొండ జిల్లా పీఏ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, మార్కెట్ యార్డ్ మొత్తం పూర్తిగా పిచ్చి మొక్కలు ఉండడంతో రైతులు పొలాల నుంచి తీసుకువచ్చిన ధాన్యాన్ని కేంద్రంలో పిచ్చి మొక్కలపై పట్టాలు పరిచి ఆరబెట్టుకోవడానికి చాలా అవస్థలు పడుతున్నామని తెలిపారు, రాత్రి సమయంలో ధాన్యం రాశుల్లోకి విష సర్పాలు వస్తున్నట్లు వారు తెలిపారు, నామమాత్రపు వసతుల కల్పన ఏర్పాటు చేసి స్థానిక అధికారులు చేతులు దులుపుకున్నారని రైతులు ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు, మధ్యాహ్న సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆవరణంలో పచ్చిగడ్డి కోసం మూగజీవాలు కూడా వస్తున్నట్లు రైతులు తెలిపారు, ఒకప్పుడు జిల్లాల్లోనే అత్యధికంగా కొనుగోలు చేసిన కేంద్రంగా



పిఏపల్లి ఐ కే బి కేంద్రంగా ఉందని అన్నారు, ప్రస్తుతం ఐకెపి కేంద్రంలో ఉన్న పరిస్థితులను చూస్తుంటే కేంద్రానికి ధాన్యాన్ని తీసుకురావడానికి రైతులు వెనుకంజ చేస్తున్నారని ప్రజలు తెలుపుతున్నాను, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏ ఒక్క రైతు కూడా విష సర్పాల బారిన పడకముందే ఐకెపి కేంద్రంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని రైతులు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు,




## నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

*పెద్ద అడిశర్లపల్లి 08నవంబర్ ప్రభాతవార్త:*

మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద గల గ్రామపంచాయతీ ఆవరణంలో శనివారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, హైదరాబాద్ ప్రసాద్ హాస్పిటల్ ఎండి జూకూరి చైతన్య రాజు, ఎండి జగ్గాడి ప్రదీప్ ఆధ్వర్యంలో వైద్య నిపుణులు స్త్రీల వ్యాధుల నిపుణులు, జనరల్ వైద్య నిపుణులు పరీక్షలు జరపనున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డిలు హాజరై ప్రారంభిస్తారు అన్నారు, క్యాంపులో రక్త పరీక్షలు గుండెకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా చెకప్ చేస్తారన్నారు, ఈ శిబిరం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని వారు తెలిపారు, కావున మండలంలోని ప్రజలందరూ ఇట్టి సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని వారు కోరారు.

## డిండి ప్రాజెక్టులోకి దూకి బ్యాంక్‌మేనేజర్ ఆత్మహత్య

*డిండి,నవంబర్ 8, ప్రభాతవార్త*



డిండి ప్రాజెక్టులోకి దూకి ఓ కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన డిండిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి డిండి ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం డిండిలోని కోఆపరేటివ్ బ్యాంక్‌లో మేనేజర్‌గా సయ్యద్ ఖాదర్‌పాష(45) విధులు నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల రెండు మాసాల క్రితమే బదిలీపై వచ్చారు. దేవరకొండలో నివాసం ఉంటూ విధులు నిర్వహిస్తూ ఉండేవారు. అయితే గత 15రోజుల క్రితం బ్యాంక్ విధులకు హాజరై ఎవరికి చెప్పాపెట్టకుండా బస్సు ఎక్కి కర్నూల్ వెళ్లినట్లు సమాచారం. దీంతో కంగారుపడ్డ కుటుంబసభ్యులకు రెండు రోజుల తర్వాత సమాచారం అందడంతో ఊపిరి పీల్చుకున్నారు. అయితే శుక్రవారం యదావిధిగా విధులకు హాజరైన ఖాదర్‌పాష విధులను నిర్వహిస్తూ మధ్యాహ్నం 1.15 సమయంలో బ్యాంకు నుంచి ఎవరికి చెప్పకుండా తన స్కూటీపై డిండి ప్రాజెక్టు డ్యాం వద్దకు వెళ్లాడు. డిండి ప్రాజెక్టు వైపున తన స్కూటీని ఉంచి మెట్ల భాగాన కట్టపైకి ఎక్కి టవర్‌లో నుంచి ప్రాజెక్టు నీళ్లలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. దీంతో శవం తేలి ఒడ్డునకు చేరుకోవడంతో ఇది గమనించి మత్స్యకారులు డిండి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే డిండి ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని సమాచారాన్ని సేకరించి కుటుంబసభ్యులకు తెలిపారు. ఈమేరకు మృతుని సోదరుడు సయ్యద్‌అలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపున్నట్లు డిండి ఎస్ఐ రాజు వివరించారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంచి ఉద్యోగంతోపాటు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు కూడా లేనట్లు సమాచారం. ఈమేరకు శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ముచ్చర్ల పెంటమ్మ మృతి బాధాకరం

నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**పెద్ద అడిశర్లపల్లి 08నవంబర్ ప్రభాతవార్త:** పిఏపల్లి మండలం కోదండపురం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ తల్లి ముచ్చర్ల పెంటమ్మ బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కోదండపురం పెంటమ్మ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పెంటమ్మ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంటమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెంటమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, రేటినేని ముత్యాపు రావు, మునగాల అంజి రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, కర్నాటి రవి, గొడుగు వెంకటయ్య, నర్సింహ, చారి, తదితరులు ఉన్నారు

## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు

మాజీ జడ్పీటిసి తరాల బలరామ్‌తో సహా పలువురి అరెస్టు



**కట్టంగూర్,నవంబర్ 8,ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో కట్టంగూర్ పోలీసులు బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా కట్టంగూర్ ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో మాజీ జడ్పీటిసి తరాల బలరామ్‌తోపాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో మాజీ సర్పంచులు పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, పనస సైదులు, మాజీ ఎంపిటిసిలు నల్లమాద సైదులు, మంగదుడ్ల వెంకన్న, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, నోముల వెంకటేశ్వర్లు, చౌగోని జనార్ధన్, అంతటి శ్రీను, గాదెపాక కన్నయ్య, మేకల రమేష్, కళ్లెం నాగేశ్వరరావు, వనం దుర్గయ్య, మల్లెబోయిన కృష్ణ, రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, పోగుల అంజయ్య, యర్కల మల్లేష్‌గౌడ్, పోగుల సాయికుమార్, మేడి వెంకన్న, జూనియర్ మైసయ్య, అంతటి వెంకన్నగౌడ్ తదితరులు ఉన్నారు.

### బిఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులు : మాజీ జడ్పీటిసి బలరామ్

ఉమ్మడి జిల్లాకు సిఎం రేవంత్‌రెడ్డి మూసీ సుందరీకరణపేరుతో రావడమే తప్ప జిల్లాకు చేసిన మేలు ఏమిలేదని కట్టంగూర్ మాజీ జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. పోలీసులతో ముందస్తు అరెస్టు చేయించడం దారుణమన్నారు. అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఇచ్చిన హామీలను విస్మరించిందని బలరామ్ విమర్శించారు.

## సిఎం రేవంత్ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

జెండాఊపి ప్రారంభించిన మాజీ జడ్పీటిసి మాద



**కట్టంగూర్,నవంబర్ 8,ప్రభాతవార్త** మూసీ సుందరీకరణలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని సంగెంనకు విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈమేరకు కట్టంగూర్‌లో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా మాద యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీని ప్రక్షాళన చేసి జిల్లా ప్రజలకు ఎంతో మేలుచేకూరనుందన్నారు. సంగం సభకు తరలివెళ్లిన వారిలో మాజీ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మాజీ ఎంపిటిసిలు గట్టిగొర్ల సత్తయ్య, ఐతగోని నర్సింహగౌడ్, నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, మాజీ విద్యాకమిటీ చైర్మన్ గుండు పరమేష్‌గౌడ్, బుచ్చాల వెంకన్నగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, కానుగు లింగయ్య, కాపుగంటి నరేష్, గూనల లింగయ్య, ఈసం లింగయ్య, చెరుకు రామన్న, పొడిచేటి శ్రీకాంత్, కానుగు శ్రీను, ఐతగోని సైదులు, కానుగు లక్ష్మీనారాయణ, తోటకూర యాదయ్య, తండు గిరిబాబు, మాద సైదులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*డిండి,నవంబర్ 8,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం డిండి మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యసొసైటీ చైర్మన్ మేకల కాశన్న, పార్టీ నాయకులు బాదమోని శ్రీనివాస్‌గౌడ్, గు ర్రం రాములు, పొలం లక్ష్మణ్, పోల వెంకటేష్, పున్న దినేష్, మాదవ్‌గౌడ్, వేణు, షబ్బీర్, శ్రీశైలం, సుధాకర్, తిరుపతయ్య, కరీం తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కోడి శ్రీనివాసులును సన్మానించిన ...రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సమాఖ్య

*చండూరు,8నవంబర్,ప్రభాతవార్త:*

సామాజిక సేవ రంగంలో ముందుంటూ ఇటీవల కాలంలో మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు -2024ను అందుకున్న గాంధీజీ ఫౌండేషన్ ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులును శుక్రవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలయందు రాష్ట్ర ప్రైవేట్ పాఠశాల సమాఖ్య ఘనంగా సత్కరించింది.ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు శ్రీపతి శేఖర్‌రెడ్డి,గోపిడి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలకు ఏ సమస్యలు వచ్చినా తన సమస్యగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యాసంస్థలను నిర్వహించడమేకాకుండా, సామాజిక సేవారంగంలో ముందుంటూ శ్రీనివాసులు మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డును సాధించడం గర్వంగా భావిస్తున్నామని ,మునుముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట్ల అనంతరెడ్డి, పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, నల్లగొండ జిల్ల ప్రధాన కార్యదర్శి గోన వెంకటేశ్వర్‌రావు, కోశాధికారి మట్ట చెన్నయ్యగౌడ్, దయాకర్‌రెడ్డి, సత్యం, శ్రీనివాస్,యోగేశ్వర్‌రావు,నల్లగొండ ఉపాధ్యక్షులు శిరంశెట్టి శ్రీధర్‌బాబు,టౌన్ అధ్యక్షులు అజీజ్,జవహర్,యాదాద్రి భువనగిరి అధ్యక్షులు డా.పగడాల జలంధర్‌రెడ్డి,సూర్యాపేట ప్రధాన కార్యదర్శి పగడాల ఉపేందర్‌రెడ్డి,ఎలినేని రాధాకృష్ణ,యాదాద్రి భువనగిరి ప్రధాన కార్యదర్శి మిర్యాల దుర్గాప్రసాద్,సింగిరెడ్డి ప్రభాకర్,సరికొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుకపై సిఎం రేవంత్‌రెడ్డి (పాదం) పాదయాత్ర

...మండల నాయకులతో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల



**మర్రిగూడ,8నవంబర్,ప్రభాతవార్త:** ప్రశ్నించే గొంతుకపై మాదం మోపి ,ప్రతిపక్షాల నిర్భంధాలతో పాదయాత్ర చేసి ప్రభుత్వాన్ని నడపలేరని మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాదయాత్ర నేపథ్యలో శుక్రవారం మునుగోడు మాజి ఎమ్మెల్యేను ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా మండలంలోని ముఖ్యనాయకులు ఆయన నివాసానికి చేరుకుని సంఘీభావం తెలిపారు.వారితో మాజి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మూసి ప్రక్షాళన నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి భారీ స్కాంకు తెర లేపాడని ఆరోపించారు. అరెస్టులు,నిర్భంధాలు మాకు కొత్తకాదని, తెలంగాణ ఉధ్యమంలో ఇలాంటివి ఒన్నో చూశామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలకు పాల్పడినా నాయకులు, కార్యకర్తలు ధైర్యంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.వారిని కలిసినవారిలో మర్రిగూడ మండల మాజి రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ,ఎఫ్ఎసిఎస్ శివన్నగూడ చైర్మన్ బాలం నరసింహ, మాకం చంద్రశేఖర్,ఆంగోతు హరిప్రసాద్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

*రామన్నపేట, నవంబరు8 ప్రభాతవార్త*


తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని సుభాష్‌సెంటర్లో మండల కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకును కట్‌చేసి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి, జిల్లా కాంగ్రేస్ నాయకులు గంగుల రాజిరెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని, గత 10సంవత్సరాల నిర్బందపాలన నుండి విముక్తి కల్పించి ప్రజారంజక పాలనను అందిస్తున్నారని ఇప్పటికే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మూసీ సుందరీకరణతో పాటుగా ప్రక్షాలన దిగ్విజయంగా చేపట్టారని దీనిపై అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా నిలిచారని స్పష్టం చేశారు. గత



బీఆరెస్ 10 ఏండ్ల పాలనలో చేసిన విధ్వంసాన్ని సమీక్షిస్తూ వాటి అవకతవకలపై వెలికితీస్తూ ప్రజాధనాన్ని ప్రజలకు చేరేలా ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం దృష్టి చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్, ఆకవరపు మదుబాబు, గుత్తా నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రేస్ అద్యక్షులు ఎం.డి జమీరుద్దీన్, నాయకులు గోదాసు పృద్వీరాజ్, అబ్రహాం, సాల్వేరు లింగం, చొల్లేటి పాండురంగాచారి, కన్నయ్య, మన్సూర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు;

సూపరిండెంట్ చిన్నూనాయక్



**రామన్నపేట, నవంబరు8 ప్రభాతవార్త** వైద్యులు, వైద్యసిబ్బంది సమయపాలన పాటించకుటే చర్యలు తప్పవని డి.సీ.హెచ్.ఎస్ డాక్టర్ చిన్నూనాయక్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని నకిరెకల్ ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేముల వీరేశం సూచనల మేరకు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా చిన్నూనాయక్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట సూపరిండెంట్ డాక్టర్ బి.వీరన్న, సివిల్ సర్జన్ ఈశ్వర్, అసిస్టెంట్ సివిల్ సర్జన్ మాధవచారి పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభకాంక్షలు

**కొండమల్లేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరాస్తాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి 55వ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధిలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్, అందుగుల ముత్యాలు, గడ్డం శ్రీరాములు, మాజీ ఎంపీటీసీలు రమావత్ జగన్ నాయక్, రాణి రాజు నాయక్, మాడుగుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మంగ్య నాయక్, కోట్ల జగదీష్, నీలం శ్రీనివాస్, బక్కులు తదితరులు పాల్గొన్నారు.






# సిపిఎం మర్రిగూడ మండల నూతన కార్యవర్గ కమిటీ

*మర్రిగూడ,8నవంబర్,ప్రభాతవార్త:*



సిపిఎం నూతన కార్యవర్గ కమిటీని 8వ మహాసభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున,బండా శ్రీశైలం సమక్షంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన ఏర్పుల యాదయ్యతోసహా ఏడుగురిని కమిటీని ఎన్నుకున్నారు. సభ్యులుగా రాములు, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, దామెర లక్ష్మి,గడగోటి వెంకన్న, మైల సత్తయ్యలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ పేదల ప్రజల సమస్యలకోసం, ఇండ్లు,ఇండ్ల స్థలాలు,పెన్షన్,రేషన్ కార్డులు ,మండలంలో ఉన్నటువంటి వివిద సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.పేద ప్రజలు లబ్ది పొందేవరకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు.కార్మికుల కర్షకులకోసం ఎర్రజెండా అండగా ఉంటుందని ,వారి పక్షాన నిరంతం పోరాటం చేస్తామని తెలిపారు.

# తెలంగాణ ప్రొగేసివ్ టీచర్స్ యూనియన్ మండల కన్వీనర్‌గా కాసర్ల వెంకన్న

*మద్దిరాల, నవంబర్ 8 ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రొగేసివ్ టీచర్స్ యూనియన్ మండల కన్వీనర్‌గా కాసర్ల వెంకన్న ప్రాథమిక పాఠశాల పోలుమల్ల ఉపాధ్యాయుని నియమించినట్లు టీపీటీయు రాష్ట్ర ఉపాధ్యాక్షులు కె.నాగయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50శాతం పిట్‌మెంట్ ఉపాధ్యాయులకు పీఆర్‌సీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని జీవో నెంబర్ 317పై నియమించిన కా ్యబినేట్ సబ్ కమిటీ సిఫార్స్‌లను అమలుపర్చాలని డిమాండ్ చేశారు. మండల కన్వీనర్‌గా ఎన్నికైన కాసర్ల వెంకన్న మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో పాటు సుస్థిర పాలన, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేస్తున్న కార్యాచరణలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల మనిషిగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ముందుచూపు గల మహానాయకుడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.శుక్రవారం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఆయన ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసి కేక్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముఖ్య మంత్రి తన పుట్టిన రోజు సందర్భంగా యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మూసి పరివాహక ప్రాంతం సంగెంవద్ద చేపట్టనున్న పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రత్యేక బస్సులలో బయలుదేరారు.కార్యక్రమాలలో దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, వడ్డెగోని నర్సింహ్మా, జెరిపోతుల భరత్, రాధారపు భిక్షపతి విజయలక్ష్మి,చల్లా వాసుదేవ్,సామ కొండల్ రెడ్డి, కొమ్మనబోయిన మల్లేష్, గిరి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, గాయం శ్యాంసుందర్ రెడ్డి, దూదిమెట్ల వెంకన్న స్రవంతి, సమ్మద్, అచ్చాలు, ధోని, చిన్నా , శంకర్ తదితరులు పాల్గొన్నారు.






# పోలీసుల పహారాలో పాదయాత్రా...?

### చిర్భంధాలు చేస్తూ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి పుట్టిన రోజునాడు నిరసనల వెల్లువ ఎందుకు వస్తుంది

### -మాజి ఎమ్మెల్యే చిరుమర్తి

**నార్కట్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసుల పహారాలో చేస్తున్నదీ ఒక పాదయాత్రేనా అని ప్రశ్నించారు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. శుక్రవారం బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసన తెలుపుతూ మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పర్యటనలో భాగంగా మూసి పరివాహక ప్రాంతంలో చేసే పాదయాత్ర మూసి బాధితుల వద్ద నుండి చేసి ఉండాలని అప్పుడే ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకునేవారని అన్నారు. చుట్టూ నిర్బంధాలను ఏర్పాటు చేస్తూ పాలన సాగించి ఎవరికి లాభం చేకూరుస్తున్నారని అడిగారు. తెల్లవారురుఝామునే మఖ్యమంత్రి పాదయాత్రను ఎవరు అడ్డుకుంటారని బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం అమానుషం అని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన చరిత్రకలిగిన రేవంత్ రెడ్డి కేటీఆర్, హరీష్ రావులను అరెస్టు చేసే ముందు భవిష్యత్తు గురించి ఆలోచించి ఉండాల్సిందని హితవు పలికారు. దేవాలయాల చుట్టూ తిరిగి ఓట్లు వేయించుకుని రైతులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నెరవేర్చకుండా అందరినీ మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రిదని అన్నారు. కుటుంబ పాలన



అని కేసీఆర్‌ను నిందించి తాను చాటూ చేస్తున్న కుటుంబ పాలన వల్ల ప్రజలు అరిగోసలు పడుతున్నారని బాధపడ్డారు. బూటకపు మాటలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేసిన పాపానికి తమకు ఎం ఒరిగిందని, ప్రజలు కార్యకర్తలు ముఖ్యమంత్రి ని ఇచ్చిన హామీల మేరకు రైతుబంధు, దళిత బంధు. నాలుగువేల రూపాయల పెన్షన్, వరి పంటలకు ఇస్తామన్న బోనస్, ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. సుపరిపాలన సాగించే నాయకుల జన్మదిన వేడుకలకు బ్రహ్మరథం పట్టే తెలంగాణ ప్రజలు ఈ రోజు తన పుట్టిన రోజు నాడు ఎక్కడ చూసినా నిరసన కార్యక్రమాలు ఎందుకు వెల్లువెత్తుతున్నాయని అడిగారు. ఇప్పటికైనా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి క్షమాపణలు చెప్పి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అశోక్ రెడ్డి, దోసపాటి విష్ణుమూర్తి, మేకల రాజిరెడ్డి, పుల్లెంల వెంకట్, వాజిద్ అలీ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

*.చిట్యాల, ప్రభాతవార్త నవంబర్ 08*



వలిగొండ మండలం సంగెం వద్ద సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో చిట్యాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను శుక్రవారం తెల్లవారుజామున ముందస్తుగా చిట్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. ఆనంతరం అరెస్ట్ చేసిన వారిని చిట్యాల పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండే సైదులు, చిట్యాల, వెలిమినేడు గ్రామ శాఖ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోన్నం లక్ష్మయ్యగౌడ్, అర్రూరి శ్రీశైలం, పార్టీ నాయకులు జిట్ట బోందయ్య, కోనేటి ఎల్లయ్య, బొంతల రామక్రిష్ణారెడ్డి, మేడి ఉపేందర్, ఆగు అశోక్, కునూరు శంకర్, బోల్గూరి సైదులు, రుద్రవరం యాదయ్య పాల్గొన్నారు.

## నవజాత శిశువులో జన్యుపరమైన లోపాలను అధిగమించవచ్చు

*నార్కట్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త*



నవజాత శిశువులలో జన్యుపరమైన లోపాలను అధిగమించి వారిని రక్షించవచ్చని, నార్కట్‌పల్లి కామినేని వైద్య కళాశాలలో ఇటువంటి చికిత్సలపై పరిశోధనలను నిర్వహిస్తున్నామని, త్వరలోనే మరిన్ని చికిత్సలను అందుబాటులోకి తీసుకువస్తామని నార్కట్‌పల్లి కామినేని వైద్య కళాశాల నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వైద్య కళాశాల ఆవరణలో పిల్లల్లో జన్యు పరమైన లోపాలు, ఎముకలకు సంబంధించిన సమస్యలు వెంటిలేషన్‌కు సంబంధించిన సమస్యలపై విశ్లేషణాత్మక సమావేశాలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైద్యులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఇందులో ముఖ్యంగా శిశువుల జన్యుపరమైన లోపాలు, ఎముకలకు సంబంధించిన సమస్యలను, వెంటిలేషన్‌కు సంబంధించిన పురోగతులు, మెదడును రోఇంచే పద్దతులు మరియు ఎదుగుదలపై ప్రభాతవాన్ని విశ్లేషించారు. అదేవిధంగా తల్లి పాల ప్రాముఖ్యతను చర్చించడం ద్వారా



ఆహారపోషణ మరియు ఆరోగ్యకరమైన జీవితానికి సంబంధించి విషయాలపై అవగాహన కలిగించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల నుండి రక్షించబడిన శిశువుల నిర్వహణపై పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలతో పాటు పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన సాంకేతిక అభివృధ్ధులను ప్రస్తుతకాలానికి అనుగుణంగా తీర్చిదిద్దడంలో చర్చకు బలమైన వేదికగా నిలిచింది. కామినేని వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఇటువంటి సమావేశాలు నిర్వహించడం ద్వారా పరిసర ప్రాంత ప్రజలకు శిశు వైద్యానికి సంబంధించిన ఆధునిక జ్ఞానాన్ని అందించడం జరుగుతుందని, చిన్నారులకు సమయానుకూలంగా వైద్యం అందించడంతో ఇది ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, సమావేశాల ద్వారా శిశువులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ అందించడానికి సమస్యలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్సను అందించడానికి తోడ్పాటును ఇస్తుందని వైద్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశాలలో డా॥అర్జున్ కుమార్, డా॥సతీష్, డా॥అన్ని, డా॥ఆర్. వెంకట గౌతం రెడ్డి, డా॥యాదయ్య, డా॥రితేష్, డా॥కాఫిల్ ఖాన్, డా॥సురేష్ థామస్, డా॥సాక్షి, నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పలువురు వైద్యులు సమావేశంలో పాల్గొని పలు సమస్యలపై అవగాహన పెంచుకుని నూతన వైద్య పద్దతులను నూర్చుకున్నామని సంతృప్తిని వ్యక్తం చేశారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం

### విసికి పెన్సిల్ ఆర్ట్‌తో చిత్రపటం



నార్కట్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త యునివర్సిటీలో నెలకొన్న విద్యార్థి సమస్యలను పరిష్కరించి తగిన సదుపాయాలను కల్పించాలని కోరుతూ మహాత్మాగాంధి యునివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు ఎంజియు విసికి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం నూతనంగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌ని పలు విద్యార్థి సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెస్స బోటనీ డిపార్ట్‌మెంటుకు చెందిన వాసు గీసిన విసి పెన్సిల్ ఆర్ట్ చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం విద్యార్థుల సమస్యలను వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేయగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో యునివర్సిటీ నాయకులు తరుణ్, ధవరధ్, వాసు, ప్రసాద్, సందీప్, గోపాల్, కిరణ్, సర్దార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై అదుపు తప్పి లారీ బోల్తా

**చిట్యాల రూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త :** బస్తాల లోడుతో వెళుతున్న ఓ లారీ బోల్తా పడిన ఘటన చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని సుర్కంటి గూడెంకు వెళ్లే యూ టర్న్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ



నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న టీఎస్05 యూబీ3788 నెంబరు గల లారీ బస్తాల లోడుతో వెళ్తున్న క్రమంలో వెలిమినేడు శివారులోని సుర్కంటిగూడెంకు వెళ్లే యూ టర్న్ వద్దకు రాగానే ప్రమాదవశాత్తు అదుపుతప్పి రహదారిపై అడ్డంగా పడిపోయింది. దీంతో జాతీయ రహదారిపై సుమారు గంటకు పైగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. పోలీసులు, టోల్ ప్లాజా సిబ్బంది వెంటనే అక్కడకి చేరుకుని రహదారిపై అడ్డుగా పడిన లారీని క్రేను సహాయంతో పక్కకు తొలగించి ట్రాఫిక్ ను క్రమబద్దీకరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*కేతేపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపైన జరిగిన రోడ్డు ప్రమాదంలో కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన మట్టి జోగయ్య (49) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం



కేతేపల్లి మండలానికి చెందిన మట్టి జోగయ్య మేస్త్రీగా పనిచేస్తుంటాడు. ఈ క్రమంలో కేతేపల్లి నుండి నకిరేకల్‌కు తన బైక్ మీద వెళ్తుండగా కేతేపల్లి శివారులో విజయవాడ నుండి హైద్రాబాద్‌కు వెళ్ళే లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో డ్రైవ్ చేస్తూ అతని బైకును వెనుక నుండి ఢీకొట్టారు. దాంతో తీవ్రగాయాలై జోగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కేతేపల్లి ఎస్ఐ శివతేజ తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 8 ప్రభాతవార్త*

సిఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా సంస్థాన్‌నారాయణపురం మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువరు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నేడు అక్రమ అరెస్టులు చేయించి నిర్బంద పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుర్వి యాదయ్యగౌడ్, తెలంగాణ భిక్షం, ఏర్పుల అంజమ్మ, పానుగోతు పాండు నాయక్, చింతకింది ఉషా, పచ్చిపాల పాపయ్య, మల్లేశం తదితరులున్నారు.









# సిఎం పర్యటన దృశ్య మాలిక










## ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

మిర్యాలగూడ, నవంబర్ 8 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని 41వ వార్డులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులుశుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివస్ మాట్లాడుతూ బిసి గణన ఒక విప్లవాత్మకవిషయమని, అరు గ్యారెంటిల అమలు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలు రేవంత్‌రెడ్డి పాలనకు నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి కృష్ణవేణి, మహేష్, ధనుంజయ్‌రెడ్డి, ఇబ్రహీం, విష్ణు, వెంకన్న, రాజు, మురళీ, తిరుపతి, ఈశ్వర్, గిరి,జానకిరాములు, భరత్, మహిళా నాయకురాలు ఎల్లమ్మ, నాగమ్మ, అశ్విని తదితరులు పాల్గొన్నారు.యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో...మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్‌అర్) అదేశాల మేరకు మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్‌అజారుద్దీన్ అధ్వర్యంలో పేద ప్రజల అశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద భారీ కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్ర పసాద్‌నాయక్,షేక్ సికిందర్, మండల పార్టీ అధ్యక్షులు చంటి, పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు జాప్తి అమర్, ఇమ్రాన్, సతీష్‌నాయుడు, చిలుక విజయ్,మునవర్, మణి, చినరాజు తదితరులు పాల్గొన్నారు.




## బిజెపితోనే దేశ సమగ్రత: బిజెపి

మిర్యాలగూడ, నవంబర్ 8 ప్రభాతవార్త



బిజెపి అధికారంలోకి రావడం ద్వారానే దేశ సమగ్రత అభివృద్ధి సాధ్యమని బిజెవైఎం రాష్ట్ర అధికారప్రతినిధి చిల్లంచర్ల అభి,బిజెవైఎం పట్టణ అధ్యక్షులు బాషిపాక శివశంకర్‌లు అన్నారు. శుక్రవారం యువమోర్చ అధ్వర్యంలో సభ్యత్వ నమోదు పట్టణంలోని అర్టీసి బస్టాండ్ ఎదుట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.జాతీయవాద స్ఫూర్తితో భారత విశ్వగురువుగా ఎదుగుతుందన్నారు.అభివృద్ధి ఓర్వలేని విచ్ఛిన్నకర శక్తులు దేశంలో తీవ్రవాదం లవ్ జిహాద్ ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రజలు సభ్యత్వ నమోదు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దమాం భరత్, నరేష్, నవీన్, అశోక్, పృధ్వి, అజయ్, సభ్యత్వం ప్రముఖ్ కంచుకోమ్ముల వేణు, బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి,బంటు సైదులు, పురుషోత్తంరెడ్డి, లక్ష్మారెడ్డి, బంటు గిరి, యాదగిరి, దసరాజు శివ, రాజిరెడ్డి, నాగిరెడ్డి, రాంప్రసాద్, సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

త్రిపురారం. ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి ఆధ ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను పేదలకు అందేలా కార్యకర్తలు పని చేయాలన్నారు. సమాజ హితం కొరకు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అనుముల వెంకట్ రెడ్డి( డ్రిప్ ), బి నరేందర్,అనంతరెడ్డి, అవి రేండ్ల మట్టయ్య, అంబటి రాము, సోమయ్య, పిబి రవి, పోల గాని సైదులు గౌడ్, జి. వేణు, ఎస్.కె హుస్సేన్, జానకి రామ్ రెడ్డి,భాస్కర్ అభిమల్ల వెంకటేశ్వర్లు( పండు) తదితరులున్నారు.

## విద్యుత్ ఘాతంతో ప్రమాదశాత్తు వ్యక్తి మృతి

వేములపల్లి ప్రభాతవార్త నవంబర్ 8 :



ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బుగ్గ బాయ్ గూడెం గ్రామంలో శుక్రవారం చోటుచే సుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మోదుగు వెంకటరెడ్డి (48)వృత్తిరీత్యా ప్రైవేటు ఎల్వర్గా పనిచేస్తున్నాడు.ఈ క్రమంలో బొగ్గుబాయి గూడెం గ్రామానికి చెందిన చెందిన రైతు అని రెడ్డి శ్రీనివాసరెడ్డి మోటారు పనిచేయకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ మీద ఏమైనా సమస్య వచ్చిందేమోనని హెల్పర్ వెంకట్ రెడ్డిని తీసుకొని పోయి చెక్ చేపిస్తున్నాడని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ ని చెక్ చేస్తున్న వెంకట్ రెడ్డి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మరణించాడు అన్నారు

## బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం టిడిపి కట్టుబడి ఉంది

### -మళ్లీ టిడిపికి పూర్వ వైభవం తీసుకొస్తాం-పొటిల్‌బ్యూరో సభ్యులు నర్సింహులు

మిర్యాలగూడ, నవంబర్ 8 ప్రభాతవార్త



తెలుగు జాతి ఐక్యత కోసం ఎన్టీఅర్ ఎంతో కృషి చేశారని, స్థానిక సంస్థల పాలన ఎన్టీఅర్ హయంలోనే వచ్చిందని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి పొలిట్‌బ్యూరో సభ్యులు ఒక్కని నర్సింహులు అన్నారు.శుక్రవారం సాయంత్రం మిర్యాలగూడకు వచ్చిన సందర్భంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ త్వరలోనే టిడిపికి పూర్వ వైభవంవస్తుందన్నారు. టిడిపి ఫలితంగా ఎంతో మంది సర్పంచులు, ఎంపిటిసిలు,జడ్‌పిటిసిలు అయ్యారని గుర్తు చేశారన్నారు.బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం టిడిపి కట్టుబడి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకునేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనుకొని సందర్భంలో ప్రమాదంసంభవించి మరణించినట్లయితే అతని కుటుంబానికి రూ.5లక్షల అర్థిక సాయం ఇన్సూరెన్స్ ద్వారా అందజేస్తామన్నారు. గతంలో కంటేఎక్కువ మొత్తంలో సభ్యత్వం చేర్పించేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రా కదిలిరా తెలుగుదేశం పిలుస్తుంది కార్యక్రమాన్నిరాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటి సభ్యులు బంటువెంకటేశ్వర్లు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, పట్టణ పార్టీ అద్యక్షులు డ్డెబోయిన శ్రీనివాస్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మాన్యానాయక్, మైనార్టీ నాయకులు నసీరోద్దీన్‌బాబు,నూకపంగ కాశయ్య, అనంతరాములు, గోపాలకృష్ణ, చవల వెంకటేశ్వర్లు, చిలకల వెంకన్నయాదవ్, వరలక్ష్మి, దాసం రాజు జయరాజు, గర్థాస్, ప్రభాకర్,ఇండ్ల గణేష్, అర్.రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ద్విచక్ర వాహనం డీ: ఒకరి మృతి.

త్రిపురారం. ప్రభాతవార్త:

కారు ద్విచక్ర వాహనం(టీవీఎస్) ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హాలియా పట్టణంలో గుర్కాగా విధులు నిర్వహిస్తున్న బహదూర్ (50) తమ ద్విచక్ర వాహనం టీవీఎస్ పై హాలియా నుండి మిర్యాలగూడ కి వెళ్తుండగా స్థానిక శాంతినికేతన్ జూనియర్ కళాశాల సమీపంలో కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై మిర్యాలగూడ నుండి హాలియా కి వెళ్తున్న కారు ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని శీ. ప్రసాద్ తెలిపారు



## సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

### -టిపిఎస్‌ఎఫ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శైలజ

మిర్యాలగూడ, నవంబర్ 8 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సామాజిక, అర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కోడిరెక్క శైలజ అన్నారు. శుక్రవారం సర్వేలోభాగంగా ఇంటింటికి తిరిగి సర్వే స్టిక్కర్లు అతికించే కార్యక్రమాన్ని చేపట్టారు. నేటి నుండి జరిగే ప్రభుత్వ నియమావళి ప్రకారం వివరాల సేకరణకార్యక్రమంలో సిబ్బందితో కలిసి పారదర్శకంగా వివరాలు చేపడుతామన్నారు. సర్వే అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.

## మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో వృద్ధిని మృతదేహం

మిర్యాలగూడ, నవంబర్ 8 ప్రభాతవార్త



మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్‌పై గుర్తు తెలియని మృతదేహం లభించినట్లు జిఅర్‌పి ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. అయన తెలిపిన వివ రాల ప్రకారం శుక్రవారం ప్లాటఫారమ్ ఒకటిలో మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడు తెల్లచొక్కా ధరించి ఉన్నాడు. అ చూకీ తెలిసినవారు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఎఐటియుసి శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి

### పల్లా దేవేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 8 ప్రభాతవార్త

కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఎఐటియుసి నల్లగొండ జిల్లా కమిటి శిక్షణ తరగతులు ఈనెల 11 నుండిమిర్యాలగూడలో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడఎఐటియుసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగాసమరశీల పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుగుణంగా మారుస్తున్నారని అరోపించారు.కాంట్రాక్ట్ అవుట్ సొర్సింగ్ వ్యవస్థ రద్దు కోసం, కనీస వేతనాలు హక్కుల కోసం ఉద్యోగ భద్రత కోసం పోరాటాన్ని ఉదృతం చేయాలనిపిలుపునిచ్చారు. కార్మిక చట్టాలపై అవగాహన కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని దేవేందర్‌రెడ్డి పిలుపున్చారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఎండి సయీద్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి డి.లింగానాయక్, ఎఐటియుసి డివిజన్ నాయకులు వలపట్ల వెంకన్న, ఎస్‌కె రహీం,టోని, జానీ, కిరణ్, ఉపేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంత

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

మోతె.. నవంబర్ 8, ప్రభాత వార్త..

ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ శంకుస్థాపనలో పాల్గొన్నారు. ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆమె తెలిపారు. దేవస్థానం కమిటీ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం తెలిపారు. అక్కడకు వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం తుమ్మగూడెం, నరసింహాపురం, ఉర్లుగొండ చెరువులలో చేపలను వదిలారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం. ఆశా, మాజీ జెడ్పిటిసి పి. పుల్లారావు, దేవస్థాన చైర్మన్ లు పాల్వాయి సోమేశ్వర



రావు, కొండా లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఎం. గురువారెడ్డి, నూకల మధుసూదన్ రెడ్డి, ఉర్లుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీవెంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

మోతె.. నవంబర్ 8 ప్రభాత వార్త.

.శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ప్రజలందరూ పొందాలని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మోతే మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనీ,గ్రామాల్లో జరిగే వేడుకలు ,ఉత్సవాలకు ఆలయాలు ప్రతీకలని, ఆధ్యాత్మిక పరంగా జరిగే ఉత్సవాలకు తన వంతు సహకారం అన్ని వేళలా



ఉంటుందన్నారు .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శీలం ఉమా సైదులు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన భారత్

సూర్యాపేట నవంబర్ 08 ప్రభాతవార్త

: పట్టణం లోని 17వ వార్డు చింతలచెరువు నందు ఎస్సీ కాలనీలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్లకు ఐదు లక్షల నిధులతో శంకుస్థాపన చేసి కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్... ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 11 నెలల తర్వాత మొట్టమొదటిసారిగా ఒక అభివృద్ధి కార్యక్రమానికి వార్డు లో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, గత 14 నెలలుగా మున్సిపాలిటీకి రావలసిన పట్టణ ప్రగతి నిధులు విడుదల రాష్ట్ర ప్రభుత్వం నుండి రావటం లేదని వాటిని తీసుకురావడంలో గౌరవ కలెక్టర్ చొరవ చూపించి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తో మరియు, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా నిధుల విడుదల విషయంలో జాప్యం కాకుండా కుంటుపడిన అభివృద్ధిని ఒక గాడిలో



పెట్టవలసిందిగా విజ్ఞప్తి చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వేల్పుల సుధాకర్, వార్డు పెద్దలు రేగట్టి సైదులు, మామిడి శెట్టి అంజయ్య, వేల్పుల ప్రభాకర్, కసుకు మారయ్య, కసుకు హేబేలు మరియు మున్సిపాలిటీ దీని సత్యా రావు, ఏఈ తిరుమలేష్, సివిల్ అసిస్టెంట్ రేగట్టి భార్గవ్ తదితర వార్డు యువకులు శివరాత్రి శంకర్, నన్నెపంగా కళ్యాణ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు తవ్వారు భద్రత మరిచారు

**- మిషన్ భగీరథ తాగు నీటి పైపులైన్ పనుల కోసం తవ్విన గుంతలు**

**- హెచ్చరిక, భద్రత బోర్డులు లేకుండా పనులు**

**- పర్యవేక్షణ పట్టని సంబంధిత అధికారులు**

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులో మిషన్ భగీరథ పైపులైన్ పనుల కోసం గుంతలు తవ్వి భద్రత మరిచిన మున్సిపల్ కాంట్రాక్టర్, అధికారులు తీరుపట్ల స్థానికులు, ప్రయాణీకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా గతంలో మిషన్ భగీరథ పైపులుపగిలి డ్యామేజ్ కావడంతో రూ.10 లక్షలతో స్థానిక కాంట్రాక్టర్ ద్వారా మున్సిపల్ అధికారులు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అయితే నిత్యం రద్దీగా ఉండే పట్టణంలోని లింగగిరి రోడ్డులో అనేక ప్రైవేట్ ఆస్పత్రితోపాటు ఏరియా ఆస్పత్రి, మటన్, చేపల, కూరగాయల మార్కెట్లు ఉండి జనసంచారంతోపాటు వందలాది వాహనాలు వచ్చిపోయే ఈ రహదారి లో పైపులైన్ పనులు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు ప్రయాణీకుల, స్థానికుల భద్రత పట్టించుకోలేదని విమర్శలు వినవస్తున్నాయి. కొన్నిరోజుల క్రితం పనుల కోసం ప్రధాన రహదారిపై నిర్మాణ పనులు చేపట్టినా అధికారులు, కాంట్రాక్టర్ పనులు నిర్వహిస్తున్న హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడంతోపాటు ప్రమాదం జరగకు

ండా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో రోడ్ల మరమ్మతులు, టెలికాం పనులు, మంచినీటి కనెక్షన్ల పనులు వంటివి నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎక్కడ పడితే అక్కడ గుంతలు తవ్వి వదిలేస్తున్నారని దీనివల్ల వృద్ధులు, చిన్న పిల్లలు అవి కనపడక గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు అనేకసార్లు తెలిసితెలియక సైకిళ్లపై వెళుతూ గుంతల్లో పడి గాయాలపాలైన సంఘటనలు కోకొల్లలని వారు



పేర్కొంటున్నారు. హుజూర్‌నగర్‌లో అభివృద్ధి పనులు చేపట్టే అధికారులు ప్రజా భద్రతను గాలికొదిలేయకుండా వారి రక్షణ చూడాలని పలువురు కోరుతున్నారు.

## సూర్యాపేట వార్త

### వలిగొండ కు భారీగా బయలుదేరి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

.నూతనకల్.. నవంబర్ 08 ప్రభాతవార్త.



..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రారంభించనున్న మూసి ప్రక్షాళన పునర్జీవన పాదయాత్ర కార్యక్రమానికి వలిగొండ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఖాన్వాయ్ తో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు బందారు లింగారెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి,ఆదర్శ రైతు కమిటీ మండల అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య,పసుల రవి యాదవ్,దేవరకొండ సాయి, అనంతుల ఆంజనేయులు, లింగమూర్తి,నకిరేకంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

### పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సామేలు.

తిరుమలగిరి నవంబర్ 8 ప్రభాతవార్త.



వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామం లో మూసీ ప్రక్షాళన పునర్జీవన కార్యక్రమానికి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్న.. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శాగంటి రాములు మరియు అభిషేక్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ మండల కన్వీనర్ గా కాసర్ల వెంకన్న

మద్దిరాల/ నవంబర్ 8 :ప్రభాత వార్త :

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ మండల కన్వీనర్ గా కాసర్ల వెంకన్న ప్రాథమిక పాఠశాల పోలుమల్ల ఉపాధ్యాయుని నియమించినట్లు టి పి టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే నాగయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 ఫిట్మెంట్ ఉపాధ్యాయులకు పి ఆర్ సి నీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని జీవో నెంబర్ 317 పై నియమించిన క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్స్ లను అమలుపరచాలని డిమాండ్ చేశారు. మండల కన్వీనర్ గా ఎన్నికైన కాసర్ల వెంకన్న మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలియజేశారు

## . సీఎం పర్యటన సందర్భంగా టిఆర్ఎస్ శ్రేణుల ముందస్తు అరెస్టులు

*..యాదగిరిగుట్ట నవంబర్ 8 ప్రభాతవార్త*

:యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణ టిఆర్ఎస్ ముఖ్య నాయకులను యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలను యాదగిరిగుట్ట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.. యాదగిరిగుట్ట టిఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకులు గడ్డమీద రవీందర్ .పాపట్ల నరహరి . రేకుల రాజు. మల్లాపురం గ్రామం నుండి టిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మోటె



రమేష్ . యువజన విభాగం కన్వీనర్ దుద్దురు శ్రీశైలం . విద్యార్థి విభాగ నాయకులు చల్లూరి శ్రవణ్. గౌడశ్రీశైలం. కర్రే చంద్రశేఖర్. ఒగ్గు మల్లేష్ కార్యకర్తలను అరెస్టు చేశారు




# యాదాద్రి సీఎం పర్యటనలో స్వల్ప ఉద్రిక్తత

**-భద్రత వైఫల్యంతో సీఎం వద్దకు గుంపులు గుంపులుగా తోసుకొచ్చిన కార్యకర్తలు**

**-సీఎం ఆలయంలోకి వెళ్లే క్రమంలో తోపులాట**

**-కాంగ్రెస్ శ్రేణుల తోపులాటలో ఇబ్బందులు పడ్డ మంత్రులు**

*యాదగిరిగుట్ట, నవంబర్ 8, ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి కొండపైన స్వామివారి అఖండ దీపారాధన ప్రత్యేక పూజలో నిర్వహిస్తున్న సమయంలో పోలీసు భద్రత వైఫల్యంతో కాంగ్రెస్ శ్రేణులు ఒక్కసారిగా గుంపులు గుంపులుగా తోసుకుంటూ ముఖ్యమంత్రి వద్దకు చేరుకోవడంతో పోలీసులు వారిని ఆపే ప్రయత్నంలో విఫలమయ్యారు. దాంతో కాంగ్రెస్ శ్రేణులను రెండు వర్గాలలో రెడ్ కార్పెట్‌కు బయట నిలబడాలని పోలీసులు సూచించారు. వారి మధ్య నుండి ముఖ్యమంత్రి ఆలయంలోకి వెళ్లే క్రమంలో కాంగ్రెస్ శ్రేణులలో ఒక్కసారిగా తోపులాట



జరగడంతో ఆలయం లోపటికి వెళ్లే మంత్రులు ఇబ్బందులు పడుతుండడంతో పోలీసులు కాంగ్రెస్ శ్రేణులను ఆపే ప్రయత్నంలో పోలీసులకు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య స్వల్ప ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

*..ఆలేరు నవంబర్ 8 ప్రభాతవార్త*

ప్రజాస్వామ్య దేశంలో రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆలేరు అఖిలపక్ష నాయకులు అన్నారు శుక్రవారం యాదగిరిగుట్ట లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా అ ఖిలపక్ష నాయకులను అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో పసుపునూరి వీరేశం, చెక్క వెంకటేష్,బందెల సుభాష్, జూకంటి పౌల్ , కళ్లెపు అడవయ్య, మొరిగాడి శేఖర్, బాంబే రవి ,తదితరులు ఉన్నారు

## కొనసాగుతున్న 68వ రాష్ట్రస్థాయి క్రీడలు

*తుర్కపలినవంబర్ 8 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో తీన్మార్ మల్లన్న సౌజన్యంతో మాదాపూర్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 68వ రాష్ట్ర పాఠశాల స్థాయి కమిటీ 2024 సంవత్సర క్రీడోత్సవాలను రెండవ రోజు శుక్రవారం కొనసాగించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న క్రీడలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో చింతపండు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు ,మాజీ వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యాట పెంటయ్య, మాజీ ఉపసర్పంచ్ సీతరాజు, సీనియర్ నాయకులు సుంకరి శెట్టయ్య , కమ్యూనిటీ మోబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి, ఎంఈఓ మాలతి, కార్యనిర్వాకులు విజయ్ కుమార్, గ్రామ వాలంటీర్స్ గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సీఎం పర్యటన సందర్భంగా టిఆర్ఎస్ శ్రేణుల ముందస్తు అరెస్టులు

*యాదగిరిగుట్ట,నవంబర్ 8, ప్రభాతవార్త:*

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణ టిఆర్ఎస్ ముఖ్య నాయకులను యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలను యాదగిరిగుట్ట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.. యాదగిరిగుట్ట టిఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకులు గడ్డమీద రవీందర్,పాపట్ల నరహరి, రేకుల రాజు, మల్లాపురం గ్రామం నుండి టిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మోటె రమేష్, యువజన విభాగం కన్వీనర్ దుద్దురు శ్రీశైలం, విద్యార్థి విభాగ




నాయకులు చల్లూరి శ్రవణ్, గౌడశ్రీశైలం, కర్రే చంద్రశేఖర్,ఒగ్గు మల్లేష్ కార్యకర్తలను అరెస్టు చేశారు.

## రాజాపేట లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*రాజపేట నవంబర్ 8 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. భారీగా ప్రదర్శన నిర్వహించి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం చౌరస్తాలో మండల పార్టీ



అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ కేక్ కట్ చేశారు. బాణాసంచా కాల్చారు స్వీట్లు పంపిణీ చేశారు. సంబరాలు జరుపుకుంటూ నినాదాలు చేశారు. పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, నమిల కేదారి గౌడ్, బిర్రు లవన్, పెద్దోళ్ళ ప్రభాకర్, రామ్ గళ్ళ శ్రీనివాస్, సిద్ధులు, వెంకటేశం, ఆంజనేయులు తదితరులున్నారు

## సర్పంచ్ ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి అరెస్ట్

*రాజాపేట, నవంబర్ 8 ప్రభాతవార్త*

రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డిని శుక్రవారం ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసిన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నాయకులు, రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు పోలీస్ స్టేషన్ కు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాజపేట మండల శాఖ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ సర్పంచుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోగా ప్రజలతో ఎన్నుకోబడిన, సర్పంచులకు రావలసిన అభివృద్ధి పనుల బకాయి బిల్లులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాలని తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఎర్రగోకుల జస్వంత్, బూర్గు నర్సిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, కనకయ్య, నాగిర్తి గోపి



## పండ్లు పంపిణీ

*.. ఆలేరు నవంబర్ 8 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని, ఆలేరు మండల కేంద్రం శా ల్పనాపురం గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్ అధ్యక్షతన స్థానిక ప్రాథమిక పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రంలో కాంగ్రెస్ యువజన నాయకులు బుగ్గ నవీన్ ఆధ్వ ర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి యాదగిరి లక్ష్మీనం సింహస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, నాయకులు బోడ నరేష్, సీత సత్యనారాయణ, కారె రమేష్, వట్టేపు వెంకటేష్, గడ్డమీది రామచందర్, సైదాపురం ప్రశాంత్, ఏదు నర్సింహులు తదితరులు ఉన్నారు

## సర్పంచ్ ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి అరెస్ట్

*రాజాపేట, నవంబర్ 8 ప్రభాతవార్త*




రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డిని శుక్రవారం ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసిన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నాయకులు, రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు పోలీస్ స్టేషన్ కు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాజపేట మండల శాఖ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ సర్పంచుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోగా ప్రజలతో ఎన్నుకోబడిన, సర్పంచులకు రావలసిన అభివృద్ధి పనుల బకాయి బిల్లులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాలని తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఎర్రగోకుల జస్వంత్, బూర్గు నర్సిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, కనకయ్య, నాగిర్తి గోపి తదితరులున్నారు.

# ప్రజాస్వామ్యం లో న్యాయ వ్యవస్థ పాత్ర గొప్పది

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 8*

ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థ పాత్ర గొప్పదని జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ పేర్కొన్నారు. న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక న్యాయస్థానంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో కక్షిదాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య పాలన లో శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ లు రాజ్యాంగబద్ధంగా పనిచేసేలా, ప్రజలందరికీ సంపూర్ణ న్యాయం అందేలా న్యాయ శాఖ కృషి చేస్తుందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 50 ప్రకారంగా న్యాయశాఖకు స్వయం ప్రతిపత్తిని కల్పించారని ఆయన వివరించారు. అలాగే దేశంలోని పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిలినట్లయితే ఆర్టికల్ 226 ప్రకారం ప్రాథమిక హక్కుల పరిరక్షణ కొరకు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ప్రకారం నిరుపేద నిందితులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం జరుగుతుందని అలాగే ఆర్టికల్ 29 ప్రకారం ప్రాథమిక హక్కులలో భాగంగా పౌరులకు సత్వర న్యాయం అందించడం జరుగుతుందన్నారు ఒక ప్రక్క రోజురోజుకు దేశవ్యాప్తంగా వివిధ న్యాయస్థానాలలో అధిక సంఖ్యలో కేసులు నమోదవుతూ ఉండటం, మరొక ప్రక్క అందుకు అనుగుణంగా అతి స్వల్ప సంఖ్యలో కేసులు పరిష్కరించబడటం వల్ల న్యాయస్థానాలపై పని ఒత్తిడి ఏర్పడి పెండింగ్ కేసుల భారం రోజురోజుకు పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ను ఆశ్రయించి




ఉచిత సత్వర న్యాయాన్ని పొందవలసిందిగా ఆయన కక్షిదారులకు సూచించారు. అనంతరం న్యాయమూర్తి న్యాయవాదులు, పోలీస్, రెవెన్యూ, న్యాయశాఖ, న్యాయ సేవా సంస్థ శాఖ, కక్షిదారులతో కలిసి నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, ఎంఎస్ రాఘవరావు, వీజీకే మూర్తి, సైదులు, నాగార్జున, నరేష్, రామ లక్ష్మారెడ్డి, మీసాల అంజయ్య, నారాయణరెడ్డి, సంధ్య, చక్రాల వెంకటేశ్వర్లు, జుట్టుకొండ సత్యనారాయణ, ఉదారి యాదగిరి, రమణారెడ్డి, పాలేటి శ్రీనివాసరావు, సైదా హుస్సేన్, ఏజీపీ నట్టే సత్యనారాయణ, హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది శ్యాం కుమార్, సుశీల, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మసీదు కమిటి అమలుకై ఎమ్మెల్యే పద్మావతికి విన్నపం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఉస్మానియా మజీద్ కమిటిని వక్ఫ్‌బోర్డు ద్వారా ఆమోదింపజేసి అమల్లోకి తీసుకు రావాలని పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు శు క్రవారం హుజూర్‌నగర్‌లో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిని వినతిపత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి కమిటి లేకపో వడంతో ఉస్మానియా మజీద్ అభివృద్ధి కుంటుపడుతుందని గౌరవ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించగా ఆయన ఆదేశాల మేరకు పట్టణంలోని ముస్లిం మత పెద్దలు, నాయకులు 23 ఆగస్ట్ 2024న అందరి ఆమోదయోగ్యంతో ఏకగ్రీవంగా ఎను న్నకున్న ఉస్మానియా మజీద్ మేనే



జ్మెంట్ కమిటిని అమలుల్లోకి తీసుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. స్పందించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి వక్ఫ్ బోర్డు సీఈవోకు లేఖ పంపి సమస్యను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్‌కె.సైదా, మన్సూర్ అలీ, రఫీ, జానిపాష, రజాక్ బాబా, నవాబ్‌జానీ, రజాక్, అనీఫ్, యాసిన్, అలీ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన వీడ్కోలు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త*




హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసి ప్రభుత్వ సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులు పి.దీనారాణి, ఆర్.వసంతరావు, రాపోలు నాగేశ్వరరావులకు శుక్రవారం పాఠశాలలో ఎంఈవో సైదానాయక్, హెచ్ఎం జయవాణిదేవి, ఉపాధ్యాయు లు పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు కార్యక్రమంతోపాటు నూతనంగా పాఠశాలకు డీఎస్సీ ద్వారా ఎంపికైన జి.జగదీశ్వర్‌రెడ్డి, స్పెషల్ ఎడ్యు కేషన్ టీచర్ కె.శ్రీనులను స్వాగత సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సైదానాయక్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరినీ విజ్ఞానవంతులుగా, మేధావులుగా తీర్చిదిద్దే వారు ఉపాధ్యాయులని, ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.శ్రీనివాస్, కె.వెంకటేశ్వర్లు, బి.శ్రీదేవి, జె.ప్రసాద్, ప్రభాకర్‌రావు, శేషగిరి, ఎండి.అస్మాముబిన్, అరుణ, శ్రీకాంత్, కాంతిభాయి పాల్గొన్నారు.

## రోజువారీ కూలీ రూ.700లు ఇవ్వాలి

### - రైస్ మిల్లర్లకు టీఎన్‌టియుసి వినతి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని రైస్ మిల్లుల్లో పని చేస్తున్న దినసరి కూలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీరేట్లు పెంచి ఇవ్వాలని టిఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. శు క్రవారం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలిశెట్టి లక్ష్మినరసింహారావుకు మహిళ కూలీలతో కలిసి అందజేసి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, కూలీలకు ఇచ్చే కూలీవేతనం వారికి సరిపోక అప్పులపాలవుతున్నా రని, వారికి రోజువారీ కూలీ రూ.700లు ఇవ్వాలని కోరారు. కార్మిక, వ్యవసాయ కూలీ వర్గాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి అనుబంధ దినసరి కూలీల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల కోటమ్మ, చింతల మంగమ్మ, వీర్ల సుజాత, నాగవెళ్లి మంగమ్మ, షేక్ ఫాతిమ, స్వరూప, మున్నీ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు,రేపు ఓటర్ల నమోదు కార్యక్రమం తహసిల్దార్

*రాజాపేట, నవంబర్ 8 ప్రభాతవార్త*

ఈనెల 9, 10వ తేదీలలో రెండు రోజులు ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమం బి ఎల్ వోలు చేపట్టాలని తహసిల్దార్ దామోదర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ రెండు రోజులు ఉదయం 900గంటల నుండి సాయంత్రం 500 గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల జాబితా,ఫారం నెం.6,7,8 దరఖాస్తు ఫారములతో బి ఎల్ వోలు ఉండాలని, ఇట్టి విషయములు ఓటర్ల కు తెలియుటకు సాయంత్రం బహుళ ప్రచారం కొరకు పంచాయితీ కార్యదర్శి ద్వారా గ్రామంలో( దండోరా) చాటింపు చేయించారు . ఉదయం పోలింగ్ కేంద్రంనకు గ్రామస్తులు హాజరు కాగానే ఓటర్ల జాబితా చదివి వినిపించాలని, అట్టి జాబితాలో 18 సం"లు నిండి ఓటుకు హక్కు లేని యువతీ యువకులను గుర్తించి ,మరణించిన వారిని ,శాశ్వతంగా వలస వెళ్లిన వారిని,పేరు, ఇంటి పేరు లో గాని పొరపాటులను గుర్తించాలి,వీరందరికి ఆయా ఫారం నెం 6,7,8,లలో దరఖాస్తు చేసుకోమని కోరాలని, కొత్తగా వచ్చిన కలెక్టర్,అడిషనల్ కలెక్టర్, ఆర్. డి. ఓ లు కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసి నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకొనున్నట్లు తహసిల్దార్ చెప్పారు. బ్యానర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## మట్టపల్లి కి చేరుకున్న సంకల్పిత పాదయాత్ర.

*మఠంపల్లి నవంబర్ 08 ప్రభాతవార్త.*



స్వాతి నరసింహ మహా యజ్ఞ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడ నుండి ప్రారంభమైన మహా సంకల్పిత పాదయాత్ర సాయంత్రానికి మట్టపల్లి కి చేరుకుంది దివంగతులైన శ్రీమాన్ ముక్కూర లక్ష్మీనరసింహ చారియర్ స్వామి వారలచే సంకల్పించబడిన 25వ సంకల్పిత పాదయాత్ర ఉదయం ఐదు గంటలకు శ్రీమాన్ ముక్కురి శ్రీనివాసన్ వారలచే కోదాడ నుండి ప్రారంభమై రెండు గంటలకు మఠంపల్లి కనకదుర్గ అమ్మవారి దేవాలయానికి చేరుకుంది మండలానికి చెందిన భక్తులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు అనంతరం పలువురు దాతలు పాదయాత్రగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు పూజల అనంతరం మఠంపల్లి నుండి మట్టపల్లికి పాదయాత్ర కొనసాగింది సాయంత్రం పాదయాత్ర మట్టపల్లి చేరుకుంది మట్టపల్లి భక్త బృందం వారు ఘనంగా స్వాగతం పలికారు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావువిజయ్ కుమార్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ వందలాదిగా భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా గోపూజ కార్యక్రమం

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్8, ప్రభాతవార్త:*



హుజూర్‌నగర్ మండల పరిధి లోని బూరుగడ్డ గ్రామంలో నిత్యపూజలందుకుంటున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము లో శుక్రవారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .కార్తీక మాసం మొదటి శుక్రవారం కావటంతో మహిళా భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. గోపూజ అనంతరం దేవాలయం ఆవరణలో భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. గోపూజ కు సహకరించిన భక్తులు కీసర దేవేంద్ర చారి , జనిగల శ్రీనివాస్ గౌడ్ , చెవుగాని రాములు , రవి ,పోకాల రాజయ్య దంపతులకు ఆలయపాలక వర్గం కృతజ్ఞతలు తెలిపారు . ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్, కోల కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, వేముల నరసింహారావు, పెనుబల్లి హనుమంతరావు, మెరుగ కవిత, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, మధుసూదనాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, యరగాని గోపాలం, గడ్డం సత్యనారాయణ, అజయ్, వీరస్వామి, రామలింగం, ఎలమంచమ్మ, అనసూర్యమ్మ, లక్ష్మి, నాగమణి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

*రాజాపేట, నవంబర్ 9 ప్రభాతవార్త*

రాజాపేట మండలం దూది వెంకటాపురం అంగన్వాడీ కేంద్రం 2 లో శుక్రవారం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కేంద్రం టీచర్ వసంత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, అంగన్వాడి టీచర్ సుజాత, వసంత, ఆశ వర్కర్స్, తల్లులు పాల్గొన్నారు

## మండల నూతన సమగ్ర శిక్ష అభియాన్ కార్యవర్గం ఎన్నిక .

*తిరుమలగిరి, నవంబర్ 8 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం నూతన సమగ్ర శిక్ష అభియాన్ కార్యవర్గాన్ని స్థానిక ఎమ్మార్సీ నందు ఎన్నుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులుగా గొడుగు సోమేశ్వర్ ప్రధాన కార్యదర్శిగా పోరెల్ల వెంకన్న, కోశాధికారిగా రాధారపు సోమేశ్, ఉపాధ్యక్షులుగా ఆర్ సుస్మిత, పెరుమాళ్ళ రాజీవ్ లు ఎన్నుకోబడగా కార్యవర్గ సభ్యులుగా: ఆర్ స్వప్న, బి కవిత, ఏ. వాణి, కే సత్యనారాయణ, బి పార్వతమ్మ, ఎస్ వాణిశ్రీ, ఆర్ నీరజ, జి సునీత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గొడుగు సోమేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజ్ చేస్తూ అప్పటిదాకా ఎంటిఎస్ ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు

## తుంగతుర్తిలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు.

*. తుంగతుర్తి.నవంబర్ 8. ప్రభాతవార్త*

తుంగతుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి,డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న,జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు పులి సత్తమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల



శంకర్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, గుండగాని మహేందర్, రుద్ర రామచంద్రు, మిట్టగడుపుల అనూక్, చిలకల వెంకన్న, చింతకుంట్ల బాబు, కలకోట్ల మల్లేష్, కటకం వెంకటేశ్వర్లు, పెద్ద బోయిన అజయ్, ముత్యాల వెంకన్న,దేవరపు రమేష్, గంగరాజు, కొండ రాజు, చిర్ర నరేష్, ఎనగందుల మల్లేష్ నేత,బొంకురి నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పోలేపాక అంజయ్య, బొంకురి రమేష్, సుమన్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

*తుంగతుర్తి.నవంబర్ 8. ప్రభాతవాం*

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే వారు చేసే మోసాల నుండి బయటపడవచ్చని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల లో విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత విలాసాలకు అలవాటు పడడంతో పాటు డ్రగ్స్ కు బానిసై తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలన్నారు రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఉంచి పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు బ్యాంక్ ఖాతా తిగిలీకార్డ్ వివరాలు,వీగిశి వివరాలు ఇతరులకు తెలుప వద్దన్నారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని అన్నారు మహిళలు వేధింపులకు గురైతే 100 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత



ఫోటోలను దీశి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు గంజాయి మత్తుమందులకు ..సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపొద్దని ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు ..ఈ కార్యక్రమం నందు గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ అరుణశ్రీ, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గోపినాయక్, కానిస్టేబుల్ సైదులు, రాంబాబు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు ఆమ లుచేసి మూసి ప్రక్షాళన చేయాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడుతాటికొండ సీత య్య

*తుంగతుర్తి, నవంబర్ 8, ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు గా ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటిల్లోని పదమూడు పథకాలను అమలు చేసి ఆతరువాత మూసి ప్రక్షాళన చేపట్టాలనీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...అధికారం కోసం ఎన్నో మాయమాటలు చెప్పిన మీరు ఏ ఒక్కటి కూడా సంవత్సరకాలంగా చేయకపోను ప్రజలకు అవసరం లేని ఎలాంటి ఉపయోగం లేని మూసి ప్రక్షాళన పేరుతో ప్రజలయొక్క భావాలను ప్రక్క దారి పట్టించే విధంగా పాదయాత్ర అంటు కాలయాపన చేస్తున్నారనీ దుయ్యబట్టారు.కొంతకాలం హైడ్రా పేరుతో మరికొంత కాలం గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలామీద కమిషన్లతో కాలం గడిపితిరనీ ఎద్దేవ మీరు అధికారం చేపట్టి సంవత్సరకాలంలో కొద్ది



రోజుల్లో పూర్తి అవుతున్న.. ప్రజల ఆశలు ఆడియాశలే తప్ప నెరవేరింది శూన్యం అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలనీ కోరారు.అభివృద్ధివైపు పాలన సాగించాలి కానీ..ప్రతిపక్ష నాయకుల పైన నిందారోపణలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండగానీ రాములుగౌడ్, తునికి సాయిలు గౌడ్,ఉప్పుల నాగమల్లు, దొంగరి శ్రీనివాస్,లాకావత్ యాకు నాయక్,గోపగాని శ్రీనివాస్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

*రాజాపేట, నవంబర్ 9 ప్రభాతవార్త*

రాజాపేట మండలం దూది వెంకటాపురం అంగన్వాడీ కేంద్రం 2 లో శుక్రవారం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కేంద్రం టీచర్ వసంత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, అంగన్వాడి టీచర్ సుజాత, వసంత, ఆశ వర్కర్స్, తల్లులు పాల్గొన్నారు






## తన భర్తను అన్యాయంగా చంపేశారు.

### రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు

*తుంగతుర్తి నవంబర్ 8 ప్రభాతవార్త*



తన భర్త ఆత్మహత్యకు కారకులైన వారిని అరెస్టు చేయడం లేదని వారు దర్జాగా గ్రామంలో తిరుగుతూ మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తూ తమకు ప్రాణహాని ఉన్నందున వారిపై చర్యలు తీసుకోవాలంటూ గురువారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన తాడూరి అనిత తో పాటు ఆమె బంధువులు హైదరాబాదులోని రాష్ట్ర మానవ హక్కుల సంఘం లో చైర్మన్ కు కలిసి ఫిర్యాదు చేసింది. తన భర్త మరణించి 20 రోజులు పైగా అయినప్పటికీ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన స్థానిక పోలీసులు పట్టించుకోకపోవడంతో జిల్లా పోలీస్ అధికారులను కలిసి వేడుకున్న ఫలితం లేదని తమ కుటుంబానికి మానవ హక్కుల సంఘంలో నైనా న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో హైదరాబాదులో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది . మొదటగా పోలీసులు ఈ కేసును హడావిడి చేసి అనంతరం జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ప్రమేయంతో తాము ఏమి చేయలేమని చేతులు ఎత్తేయడంతో మండలంలో ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది తమకు న్యాయం చేయాలంటూ భర్త ఫోటోతో ఏడుస్తూ ఫిర్యాదు చేసింది

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్పర్సన్.

*తిరుమలగిరి నవంబర్ 8 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్. శాగంటి అనసూయ రాములు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.

*తిరుమలగిరి నవంబర్ 8 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు అనంతరము హాస్పిటల్లో రోగులకు బెడ్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి జమిలాల్ కందుకూరి లక్ష్మయ్య పూల రవీందర్ రెడ్డి కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్ గిలగత్తుల ప్రియలత రామ్ గౌడ్ ఫతేపురం సరిత బోల వంశీ పత్తేపురం సుధాకర్ దండుగుల యాదగిరి వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులా ?

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.

**చిట్యాల రూరల్, నవంబర్ 08, ప్రభాతవర్త :** ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన మాట్లాడితే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేస్తోందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సంగెం గ్రామం నుండి సీఎం రేవంత్ రెడ్డి చేపట్టే మూసీ పునరుజ్జీవన సంకల్ప పాదయాత్రను అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఇటీవల హెచ్చరించిన నేపథ్యంలో శుక్రవారం చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా పోలీసులతో కలిసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. మూసీ ప్రాంతానికి వెళ్ళకుండా ముందస్తుగా అరెస్టు చేస్తున్నామని చెప్పి పోలీసు వాహనంలోకి ఎక్కించారు. పోలీసుల జులూం నశించాలి అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేస్తూ చిరుమర్తిని తరలించే పోలీసు వాహనానికి అడ్డుగా నిల్చున్నారు. దీంతో పోలీసులు వారిని పక్కకు తప్పించి వాహనాన్ని ముందుకు పంపించారు. అనంతరం చిరుమర్తిని మునుగోడు పోలీసు స్టేషనుకు తరలించారు. ఈసందర్భంగా





ఆయన మాట్లాడుతూ సీఎం ఒక ప్రాంతంలో పర్యటించే సమయంలో ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక మని, ఇదెక్కడి రాజ్యమని విమర్శించారు. తాను మూసీ ప్రాంతానికి వెళ్ళడంలేదని ఇతర పనులపై వెళ్తున్నానని తనను వెంబడించినట్లుగా పోలీసులు రావడం సరికాదని మరో మార్గం ద్వారా తాను వెళతానని చెప్పినా కూడా పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడం ప్రతిపక్ష పార్టీపై కక్షపూరితంగా వ్యవహరించడమేనన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పరిపాలన సక్రమంగా లేదని అస్తవ్యస్తంగా ఉందనడానికి తమను అడ్డుకోవడమేనని నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరిస్తున్నా మంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్బాలు పలుకుతారని, ప్రజాస్వామ్యమంటే ఇదేనా అని సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పరిపాలన కొనసాగడం లేదని ప్రతిపక్ష పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులపై కక్ష తీర్చుకున్నట్లుగా ఉందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా సీఎం రేవంత్ రెడ్డి పర్యటించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రామన్నపేటలో సిమెంటు పరిశ్రమ ఏర్పాటు చేస్తే వందలాది ఎకరాల భూములల్లో పంటలకు తీవ్ర నష్టం జరగడంతో పాటు వాతావరణ కాలుష్యమై ప్రజలకు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మర్ల రాంరెడ్డి, బొక్కా మాధవరెడ్డి, పొట్లపల్లి చిన్నస్వామి, ఆవుల జానయ్య తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అడ్డుకోలేరు

: చింతల దామోదర్‌రెడ్డి



**చౌటుప్పల్, నవంబర్ 8 ప్రభాతవార్త** తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటన సందర్భంగా చౌటుప్పల్‌కు చెందిన బిఆర్ఎస్, ట్రిపుల్ఆర్ భూ నిర్వాసితుల నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సింగల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నేడు నిర్బంధాలతో పాలన సాగించడం హేయమూన చర్య అన్నారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణలో మొదట చేపట్టిన విధంగానే భూ సేకరణ చేపట్టాలని, లేని పక్షంలో ఔటర్ రింగ్ రోడ్డు నుంచి 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల ప్రభాకర్‌రెడ్డి, పర్వతాలు తదితరులున్నారు.

## ఘనంగా బోయ అంజయ్య వర్ధంతి వేడుకలు

*చౌటుప్పల్, నవంబర్ 8 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని రాజీవ్ స్మారక భవన్‌లో పంతంగి గ్రామానికి చెందిన స్వర్గీయ బోయ అంజయ్య 37 వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, బోయ రామచంద్రం, చిట్టంపల్లి శ్రీనివాస్, సురుగు శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, బక్క శ్రీనాథ్, గుడ్డేటి యాదయ్య, గుండు మల్లయ్యగౌడ్, కగడంచి వెంకటేశం, అర్థం వెకంట్‌రెడ్డి, పన్నాల రాజిరెడ్డి, ఊదరి నర్సింహా, శ్రీను, మాదగోని శేఖర్, రాచకొండ భార్గవ్, వరకాంతం జంగారెడ్డి, బోయ రవీందర్, బోయ వెంకట్, తరగం నాగరాజు, బక్క కిషన్, తోర్పునూరి లింగస్వామి, కందగట్ల చరణ్, తూర్పింటి వంశీ, బోయ వంశీ, రఫి, చేకూరి బాబు, ఊదరి గణేష్, కొంతం బుచ్చిరెడ్డి, దొనకొండ కృష్ణ తిగుళ్ల చంద్రయ్య తదితరులున్నారు.

## అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలను ఆపలేవు

**నార్కట్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త** అర్ధరాత్రి అర్కమ అరెస్టులు ప్రజా ఉద్యమాలను ఆపలేవని , పోలీసులతో నిర్భంధాలు సృష్టించినా అంతిమంగా ప్రజా నిర్ణయమే గెలుస్తుందని అన్నారు మండలంలోని వివిధ గ్రామాల మాజి సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు అన్నారు.శుక్రవారం రామన్నపేట మండలానికి విచ్చేయనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు పర్యటనను అడ్డుకుంటామనే నెపంతో మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులని పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అరెస్టయిన వారిలో బిఆర్ఎస్ నాయకులు యానాల అశోక్ రెడ్డి, మల్గ బాలకృష్ణ, కొండూరు శంకర్, దోసపాటి విష్ణుమూర్తి, మేకల రాజిరెడ్డి,బత్తుల అనంతరెడ్డి, నరసింహ, పుల్లెంల వెంకట్, అంజిరెడ్డి, చిక్కుల యాదగిరి, సూర ముత్యాలు,యువజన విభాగం నాయకులు బాలు, సాయి, గుబ్బ రవి,వాజిద అలీ తదితరులు ఉన్నారు.



# ఆరు గ్యారెంటీల అమలు చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం

బిఆర్ఎస్ నాయకులు అరెస్టు

**కేతేపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త:** మూసీ సుందరీకరణ పేరుతో లక్ష 50వేల కోట్ల దోచుకునేందుకు సిద్దమైన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మంత్రి వర్గం ఇచ్చిన 6 గ్యారెంటీల అమలు చేతకాదు గాని తిన్నదరగక చేస్తున్న రేవంత్ పాదయాత్ర దాన్ని అడ్డుకునేందుకు కేతేపల్లి భారత రాష్ట్ర సమితి మండల నాయకులను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి 11నెలలు దాటినా కూడా ఇచ్చిన 420కి పైగా హామీల్లో తూతూ మంత్రంగా ఒకటి రెండు తప్ప అవి కూడా అసంపూర్తిగా మిగతా పథకాలు ఏవి కూడా ఇంతవరకు హామీలు నెరవేరలేదు. స్వయంగా షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకంలో ఒక లక్షా రూపాయలతో పాటు తులం బంగారం అని గొప్ప గప్పలు కొట్టి నేటికి ఆ కెసిఆర్ పెట్టిన రూ. 1,16,000, కాంగ్రెస్ అధికారము రాగానే మొదటి సంతకం 4వేలు పించన్ అని అన్నారు. అది ఇంటిలో ఇద్దరు వృద్దులు ఉంటే ఇద్దరికి ఇస్తా అన్నారు. నేటికి 10 నెలల గడిచి పోయింది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు రూ. 2500 ప్రతినెల అని హామీ ఇచ్చారు. అది ఇంతవరకు ఊసే లేదు. ఈ కాంగ్రెస్ వచ్చిన తర్వాత రైత భరోసా పేరిట ఎకరానికి రూ. 7500 చొప్పున ఒక కారును సంవత్సరాని రూ. 15000 అని గొప్పలు గప్పలు కొట్టింది. రైతు బంధు కోసం దాసిన రూ. 7వేల కోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చిన్న కాంట్రాక్టర్లకి సర్పంచులకి ఎంపిటిసిలకి జెడ్పిటిసిలకి చేసిన పనులకు డబ్బులు చెల్లించకుండా వారి



పొట్టకొట్టి ఈ ఏడు వేల కోట్లని ఒకే ఒక కాంట్రాక్టర్ అయినా రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో ఒక మంత్రికి చెల్లించిందని నకిరేకల్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, కాసనగోడు మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ చైర్మన్ చల్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి భీమవరం మాజీ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్ బారాస రైతు విభాగం మండల అద్యక్షుడు బంటు మహేందర్ మండల బారాస నాయకులు తుంగతుర్తి మాజీ సర్పంచ్ కొండ సరిత సైదులు, కొండకింది గూడెం మాజీ సర్పంచ్ గోలి మంజుల వేణుమాధవరెడ్డి గుడివాడ మాజీ సర్పంచ్ శ్రవణ్, ఇనుపాముల మాజీ సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ జానకి రాములు, ఉప సర్పంచ్ తండు రాములు, చెరుకుపల్లి బారాస గ్రామ అధ్యక్షులు పోకల సైదులు మరియు మండలంలోని అన్ని గ్రామాల భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు అందరిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ నందు నిర్బందించారు.

## జైకేసారం ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ ఉచిత వైద్య శిబిరాలు



**చౌటుప్పల్, నవంబర్ 8 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం జైకేసారం, అస్సోనిగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పంచాయతీ కార్యదర్శి సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥జయంత్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు ఉచితంగా వైద్య సేవలు అందించి అందుకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.రమాదేవి, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీ తదితరులున్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఐలయ్య యాదవ్

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 8 ప్రభాతవార్త*

యాదాద్రి జిల్లా పర్యటనకు వచ్చిన సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్ శుక్రవారం జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. యాదగిరిగుట్టలోని విశ్రాంతి భవనంలో ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు కరంటోతు శ్రీరామ్ నాయక్, నెట్టు శ్రీకాంత్ తదితరులున్నారు.



# సీఎం రేవంత్ సంచలన నిర్ణయం

## ధర్మకర్తల మండలి బోర్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
## -యాదాద్రిని యాదగిరిగుట్టగా మార్చాలని నిర్ణయం
## -జన్మదినం సందర్భంగా యాదాద్రీషున్ని దర్శించుకున్న సీఎం
## -ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా లోపంతో స్వల్ప ఉద్రిక్తత

*యాదగిరిగుట్ట,నవంబర్ 8,ప్రభాతవార్త:*





ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. హెలికాప్టర్ లో యాదగిరిగుట్ట చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ లో ప్రెసిడెంట్ షూట్ కు చేరుకొని అక్కడ నుండి నేరుగా స్వామి వారి ఘాట్ రోడ్ మార్గంలో కొండపైకి చేరుకొని కొండపైన విష్ణు పుష్కరిణిలో స్నాన సంకల్పం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి విష్ణు పుష్కరిణిలో నీటిని తలపై చలుకున్నారు.. అనంతరం విష్ణు పుష్కరిణి నుండి కొండపైన బస్టాండ్ సమీపంలో ర్యాంపు మార్గంలో నడుచుకుంటూ ఆలయ ప్రాంగణానికి చేరుకుని ముందుగా కొండపైన స్వామివారి అఖండ జ్యోతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆలయ తూర్పు రాజగోపురం గుండా ఆలయంలోనికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ముందుగా ధ్వజ స్తంభం వద్ద మొక్కి తదుపరి అంతరాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. దర్శనానంతరం ముఖ్యమంత్రికి ఆలయ ముఖ మండపంలో వేద మంత్రాలతో వేదాశ్వీరచనం గావించడం జరిగింది. రాష్ట్ర దేవాయదాయ శాఖప్రిన్సి పాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ చేతులమీదుగా ముఖ్యమంత్రి, మంత్రులను శాలువాతో సత్కరించారు. స్వామి వారి మెమొంటోను అందజేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి స్వామివారి ప్రసాదాన్ని అందచేశారు. అనంతరం కొండ కింద ప్రెసిడెంట్ షూట్లో లో రివ్యూ మీటింగ్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయాలను వెల్లడించారు.. పెండింగ్ పనులకు నిధుల వర్షం యాదాద్రి ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష నిర్వహించార. ఈ సమీక్షలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఉండాలని, ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం యాదాద్రిగా పిలుస్తున్న పేరును యాదగిరిగుట్టగా మార్చాలని ఆదేశించారు.




అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీని తీసుకురావాలని, అవసరమైతే టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. కొండపై నిద్రచేసే భక్తులు తమ మొక్కుల్ని తీర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలని, బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులను పూర్తి చేయాలని తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధి కోసం చేస్తున్న భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని, ఈ మేరకు అవరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్ తో రావాలని ఆదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు వెంటనే చర్యలు తీసుకుని.. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రిని యాదగిరిగుట్టగా మార్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ముఖ్య మంత్రి తో పాటు , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,టూరిజం, సినిమా టోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య,సీ ఎస్ శాంతి కుమారి,ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, దేవాదాయశాఖ కమీషనర్ హనుమంత్ కె. జండగే జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రాచకొండ సి పి సుధీర్ బాబు తోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్టగా యాదాద్రి

## యాదగిరి గుట్టగా యాదాద్రి
## -ధర్మకర్తల మండలి బోర్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
## -పెండింగ్ పనులకు నిధుల వర్షం

*భువనగిరి, ప్రభాతవార్త :*

యాదాద్రి ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష ముగిసింది. ఈ సమీక్షలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఉండాలని, ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం





యాదాద్రిగా పిలుస్తున్న పేరును యాదగిరిగుట్టగా మార్చాలని సూచించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీని తీసుకురావాలని, అవసరమైతే టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు.కొండపై నిద్రచేసే భక్తులు తమ మొక్కుల్ని తీర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలని, బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులను పూర్తి చేయాలని తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధి కోసం చేస్తున్న భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని, ఈ మేరకు అవరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్ తో రావాలని ఆదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు వెంటనే చర్యలు తీసుకుని.. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రిని యాదగిరిగుట్టగా మార్చాలని ఆదేశించారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాలనలోనే తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యం

## రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**చిట్యాల రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న పరిపాలనలోనే తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యమని రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేకును కట్ చేసి స్థానికులకు పంపిణీ చేశారు. సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం రేవంత్ రెడ్డి ప్రజారంజకమైన పరిపాలన అందిస్తున్నారని అన్నారు. సీఎం నిండు నూరేళ్ళ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, వనమా



వెంకటేశ్వర్లు, పల్లవు బుద్ధుడు, పట్ల జనార్దన్, జనపాల శ్రీను, ఉయ్యాల నరేష్, పందుల గోపాల్, పాకాల దినేష్, మర్రి శ్రీకాంత్, మేడబోయిన శ్రీనివాస్, కురుపటి లింగయ్య, బొంగు శంకర్, అనంతుల శంకర్, బోయ స్వామి, మర్రి అశోక్, జనపాల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన హేమంత్

**చిట్యాల రూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఈరటి హేమంత్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యాడు. ఉమ్మడి నల్గొండ జిల్లా తరపున ఇటీవల సూర్యాపేటలో జరిగిన జిల్లాస్థాయి ఖోఖో పోటీలలో పెద్దకాపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఈరటి హేమంత్ అండర్14 విభాగంలో ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈనెల 14వ తేదీన



హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో హేమంత్ పాల్గొననున్నాడు. హేమంత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లుకేందర్ రెడ్డి, పీఈటీ బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్, మాజీ విద్యాకమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చిట్యాల రూరల్, నవంబర్ 08 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కేకును వారు కట్ చేశారు. హ్యాపీ బర్త్ డే సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ లీవ్.. లాంగ్ లీవ్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన సంకల్ప యాత్రలో పాల్గొనేందుకు పార్టీ శ్రేణులు, నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో డైరెక్టర్ ఏదుళ్ల అజిత్ రెడ్డి, నాయకులు తెల్పూరి సైదులు, భైరబోయిన భిక్షం, గుత్త లవ కుమార్ రెడ్డి, ఒర్సు సైదులు, దూదిగామ అంజయ్య, ఏర్పుల కృష్ణ, ఏర్పుల వెంకన్న, కుర్రు యాదయ్య, ఈరటి మహేష్, గుండెబోయిన శంకర్, నల్లవెల్లి నరసింహ, నల్లవెల్లి లింగయ్య, మునరి శ్రీకాంత్, పర్వతాలు ఏర్పుల శ్రీను, నరసింహ, యాదయ్య, రాంబాబు, రాజు, శ్రీను, విష్ణు, సురేష్, కిరణ్, విగ్నేష్, మహాలింగం, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస ప్రత్యేక పూజలు

**నార్కట్పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త**



హరిహరులకు ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసంను పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం సాయంత్రం పూజాది కార్యక్రమాలను ఎంతో ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.కార్తీకమాసం శుక్రవారం సందర్భంగా ఆలయంలో ఉదయం కార్తీక దీపారాధన అనంతరం స్వామి వారికి పంచామృతాభిషేకములు అనంతరం లలితా సహస్రనామార్చన, నవగ్రహాలలో శుక్రగ్రహానికి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ దంపతులు, ధర్మకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజా మార్గం

## -లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## -సీనియర్ సివిల్ జడ్జి సురేష్

**మహబూబాబాద్,నవంబర్8,ప్రభాతవార్త:** రాజీ మార్గమే రాజా మార్గమని లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. ఈ నెల 9న జరిగే జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కోర్టుకు చెందిన జడ్జిలు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది జిల్లా కోర్టు ప్రాంగాణం నుండి కూరగాయాల మార్కెట్, రైల్వేస్టేషన్, నెహ్రూచౌరస్తా మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి సురేష్ మాట్లాడుతూ ఆర్థికంగా వె నుకబడిన వర్గాల అనేకమందికి ఉచిత న్యాయవాదులను నియమిస్తూ వారికి న్యాయ సహాయం అందిస్తూ ఆదుకోవడం జరుగుతుందన్నారు. జైల్లో మగ్గుతున్న అనేకమంది ఖైదీలకు ఉచితంగా న్యాయవాదులను నియమించి వారిని జైల్లో నుండి విడిపించడం జరుగుతుందన్నారు. జాతీయస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి



లోక్అదాలత్‌లు నిర్వహించి అనేక కేసులను పరిష్కరించి ముద్దాయిలకు విముక్తి కల్పించడం జరుగుతుందన్నారు. ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్ 15100 ద్వారా బాధితులకు న్యాయ సలహాలు అదించడం జరుగుతుందన్నారు. అనతికాలంలోనే ప్రజాదరణ చురగొన్న జాతీయ న్యాయసేవా అధికార సంస్థ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది వెంకటస్వామి, సీనియర్ న్యాయవాది వెంకటయ్య, టౌన్ సిఐ దేవేందర్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**నార్కట్పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త**



పేదలకు వృద్ధులకు ఎల్లవేళలా అండగా ఉండటం వలన వారికి ఎంతో మనోధైర్యం కలుగుతుందని ప్రముఖ సమాజ సేవకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ సాగర్ రెడ్డి అన్నారు.గురువారం లయన్స్ క్లబ్ నల్లగొండ గ్రేటర్ ఆధ్వర్యంలో మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన గ్రామంలోని పేదలు మరియు వృద్ధులకు చలికాలం సందర్భంగా దుప్పట్లను అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ మారుతున్న వాతావరణం దృష్ట్యా చలిని తట్టుకునేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ తమకు వీలైనంత మేర పేదలకు ఇటువంటి సహాయ సహకారాలను అందించాలని, ఇంతటి మంచి కార్యక్రమానికి సహకరించిన బండ సాగర్ రెడ్డికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తీగల మోహన్ రావు, కె.వి.ప్రసాద్, అమంచి రామలింగం, రవీందర్ రావు, కృష్ణారెడ్డి, లింగయ్య, తిరుపతి రావు, యాదగిరి రెడ్డి, అంజిరెడ్డి, రాంబాబు, జీడికల్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**



గంజాయి, డ్రగ్స్, ఆర్థిక నేరాలు, దొంగతనాలు, ప్రభుత్వ నిషేధిత అక్రమ వ్యాపారాల నియంత్రణే లక్ష్యంగా సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సిసిఎస్)ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాలయ సమీపంలో సిసిఎస్‌ను ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..నేరగాళ్లు ఎప్పటికప్పుడు నేరం చేసే విధానాన్ని మార్చుతూ, ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రజలు సమస్యలు తలెత్తితే, పోలీసులను ఆశ్రయించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. సిసిఎస్‌లో ప్రస్తుతం ఒక సిఐ, ఇద్దరు ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఉన్నారని, సిసిఎస్ అధికారులు నేరాల నియంత్రణ, సమాచారం సేకరణ, కేసుల దర్యాప్తు చేయనున్నారని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్బీ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్, నగేశ్, రత్నం, సిసిఎస్ ఎస్ఐలు రమేష్, సాంభమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం కేంద్రంలో శుక్రవారం ఎన్ఎస్ఆర్ అపోలో రీచ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో వైద్యులు 200 మంది రోగులకు ఉచిత బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుమన్ రావు, వైద్యులు జావిద్, శ్రావణి, పిఆర్ఓ కళకోటి శ్యామ్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.